స్థానిక చట్టాలు, అనుమతుల మేరకే

# రాజకీయ ప్రకటనలు..



ఎలక్షన్ సీజర్ మేనేజ్ మెంట్ పై మరింత పట్టుపెంచాలి

జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

పుట్టపర్తి మేజర్ న్యూస్:

జిల్లా స్థాయిల్లో శాశ్వత ప్రాతిపదికన ఉన్న రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్థానిక చట్టాలు, అనుమతుల మేరకు ప్రస్తుతం ఉన్న రాజకీయ ప్రకటనల హోర్డింగులను తొలగించకుండా కొనసాగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శ్రీ సత్యసాయి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల నిర్వహణకు ముందస్తు చేస్తున్న ఏర్పాట్లును,

మిగతా 03 ▸▸

17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 28 మార్చి 2024 | పేజీలు 11

04



## రాప్తాడు నుంచే తెలుగుదేశం విజయ దుందుభి మోగిద్దాం

▸▸ ఏర్పాట్లను పరిశీలించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, రాష్ట్ర నాయకులు

రాప్తాడులో తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటనేది ప్రజాగళం సభ ద్వారా చూపిద్దామని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు.

08



## మహిళల ఉజ్వల భవిష్యత్తుకు చంద్రన్న గ్యారెంటీ

జేసీ అస్మిత్ రెడ్డి

మహిళల ఉజ్వల భవిష్యత్తుకు చంద్రన్న గ్యారెంటీ అంటూ పట్టణం లోని సిపిఐ కాలనీలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం పర్యటించారు.



# వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు

ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

టిడిపి తోనే రాష్ట్రం సుభిక్షం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇవే చివరి రోజులు

అందుకే అంతా తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారు

రాప్తాడులో వరుసగా తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

తాజాగా మూడు గ్రామాల నుంచి టిడిపిలోకి చేరికలు

సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చివరి రోజులు నడుస్తున్నాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అందుకే ఆ పార్టీలో ఎవరు ఉండటానికి ఇష్టపడటం లేదని వ్యాఖ్యానించారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా రామగిరి మండలం కుంటిమద్ది, చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం, అనంతపురం రూరల్ మండలం సిండికేట్ నగర్, కొడిమి గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో 30 కుటుంబాల

మిగతా 04 ▸▸

04

## పల్లెల్లో మొదలైన ఎన్నికల ప్రచారాలు..



- రాజకీయ నాయకులు ప్రచారంలో బిజీ బిజీ
- హోరా హోరిగా ఇరు పార్టీల ప్రచారాలు ..
- రాబోయే ఎన్నికల్లో విజయంపై ఎవరి ధీమా వారిదే



## తెదేపాలోకి వలసల పరంపర



కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ మేజర్ పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన 15 మంది వైసీపీకి చెందిన దళిత కుటుంబాలు టిడిపిలోకి చేరారు. వీరికి తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజలు సురక్షితంగా నిత్యావసర సరుకులు ధరలు అందుబాటులో ఉండేవని తెలుగుదేశం పార్టీకి ప్రజల వస్తున్న ఆదరణ చూసి పార్టీలకు చేరామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్, ఆనంద్ రాజులు, వన్నా రెడ్డి, కవిట్ మాబు, చాంద్ భాషా, బీటీ రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి... అభివృద్ధికి బాటలు వేయండి



యాడికి, మేజర్ న్యూస్ : ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మన ప్రియమైన నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలని వైఎస్ఆర్సిపి నాయకుడు తాడిపత్రి ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చందన గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో ప్రతివారిని పలకరిస్తూ జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేసిన వారవుతారని అంతేకాక మరిన్ని పథకాలు తీసుకొస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, వెంకటరామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, తలారి నాగేష్, శివారెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ పటాన్, ఫరూక్, రవిశంకర్, డింపుల్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎంసిసి) కట్టుదిట్టంగా అమలు చేయడంపై సమీక్ష సమావేశం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప ఎంపిడిఓ కార్యాలయం నందు బుధవారం పంచాయతీ కార్యదర్శులతో ( ఎన్నికల ప్రవర్తనా నియమావళి నియమ నిబంధనలకు లోబడి ) ఎంపిడిఓ సుబ్బ రాజు, ఈఓఆర్డి మాధవ రెడ్డి, హౌసింగ్ ఏఈ శివా రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించడమైనది. ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎంసిసి) మరింత కట్టుదిట్టంగా అమలు చేయుట, గ్రామ పంచాయతీలలో ఎక్కడా త్రాగు నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకొనుట, 15వ ఆర్థిక సంఘం నిధులు మార్గ దర్శకాల మేరకు ఖర్చు చేయుట, 2023-2024 ఆర్థిక సంవత్సరపు గ్రామ పంచాయతీ రికార్డులను అప్డేట్ చేయుట, సఫాయి మిత్ర యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని సర్వే చేయుట, ఇంటి పన్నులను 100 శాతము మార్చి 31వ తేదీ లోగా వసూలు చేయుట, పోలింగ్ కేంద్రాలను మరలా ఒకసారి వ్యక్తి గతంగా పరిశీలించి, మౌలిక సదుపాయాలు కల్పించుటకు తగు చర్యలు చేపట్టుట, పారిశుధ్య కార్మికుల హాజరు వివరాలను జెఎస్ఎస్ అప్‌లో నమోదు చేయుట, 2018- 19 నుండి 2023-24 వరకు గ్రామ పంచాయతీల జమలు/ఖర్చుల వివరములను తెలియజేయు మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## 192 టెట్రా పాకెట్లు స్వాధీనం

**- ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని సోమలాపురం చెక్కు పోస్ట్ వద్ద సోమలాపురం చెక్ పోస్ట్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా బొమ్మనహాల్ మండలం కానాపురం గ్రామానికి చెందిన రామాంజనేయులు అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్దనుండి 192 టెట్రా ప్యాకెట్లు(90) మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చేయూత

**12 ఫ్యాన్లను అందించిన అమ్మ సంస్థ**

**రమణారెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన ఆసుపత్రి సూపరిటెండెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చేయూతను అందించింది. బుధవారం ఉదయం ఐడి వార్డులో ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావుకు 12 ఫ్యాన్లను అందజేశారు. ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించినట్లు అమ్మ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రమణారెడ్డి తెలిపారు. ఇటీవల ఏర్పాటు చేసిన ఓపి సెంటర్లో ఆపరేటర్లు వైద్యులు రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఆయన ఆసుపత్రికి అవసరమైన 12 ఫ్యాన్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రి అభివృద్ధిలో దాతల సహకారం ఎనలేనిదని కొనియాడారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలను అందించేందుకు దాతలు గొప్ప మనసుతో ఆదరిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో పలువురు అరెస్ట్

యాడికి, మేజర్ న్యూస్ : భోగాల కట్ట గ్రామంలో ఈ నెల మూడు జరిగిన దాడి కేసులో పలువురిని అరెస్ట్ చేసినట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. గ్రామంలోని బాబా దాడి చేసిన దాడి కేసులో బుధవారం ప్రతాపు, శివకృష్ణ, విశ్వనాథ్, నాగలక్ష్మి, మల్లేశ్వరి తో పాటు పలువురిని అరెస్ట్ చేసి తాడిపత్రి కోర్టు హాజరు వచ్చినట్లు నాగార్జున రెడ్డి తెలిపారు.

## పాలిసెట్ ప్రవేశంకు ఉచితంగా కోచింగ్

గుత్తి, మేజర్ న్యూస్ : పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష ద్వారా డిప్లమా కోర్సులు చదివే విద్యార్థుల కోసం గేట్స్ పాలిటెక్నిక్ కళాశాల ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు ఆ కళాశాల యాజమాన్యం బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కోచింగ్ కోసం ముందస్తుగా పదవ తరగతి విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. కోచింగ్ కు వచ్చే విద్యార్థుల కోసం గుత్తి ఆర్టీసీ బస్టాండ్ నుంచి విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా బస్సు ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. పూర్తి వివరాల కోసం 8333987201 నెంబరును సంప్రదించాలన్నారు.



## టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు పనిచేస్తా..

**టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా బివిఎస్ కృష్ణారెడ్డి**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది, లీగల్ సెల్ బివిఎస్ కృష్ణారెడ్డిని కలిసి మద్దతు కోరిన గుమ్మనూరు బ్రదర్స్ శ్రీనివాసులు, నారాయణస్వామి**

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :

గుంతకల్లు పట్టణంలో ప్రముఖన్యాయవాది, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా. వాల్మీకి బివిఎస్ కృష్ణారెడ్డిని మార్కెట్ నందు ఉన్న తన కార్యాలయం నందు మాజీ మంత్రివర్యులు గుమ్మనూరు జయరాం సోదరులు శ్రీనివాసులు, నారాయణస్వామి పార్టీ కార్యకర్తలు కలిసి మా అన్న గుమ్మనూరు జయరాంనకు తెలుగుదేశం పార్టీ తరపున గుంతకల్లు నియోజవర్గం టికెట్ కేటాయించినట్లయితే మాకు మద్దతుగా నిలిచి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రటిడిపి అధిష్టానవర్గం ఆదేశాల మేరకు పని చేస్తానని, ప్రస్తుతం అనంతపురం పార్లమెంట్ ఎంపీ రేస్ లో ఉన్నానని ఈ సందర్భంగా వారికి తెలియజేయడం జరిగింది.

రాష్ట్ర టిడిపి అధిష్టానవర్గం పార్టీ టికెట్ కేటాయించినట్లయితే పార్టీ అభ్యర్థి విజయం కోసం ఎటువంటి అభ్యంతరం లేదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శీన, మాజీ కౌన్సిలర్ గుణశేఖర్, ముక్కనగారి నారాయణ, చిప్పిగిరి ప్రతాప్, కదర బెంచి వాల్మీకి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**పరీక్షలకు 49మంది విద్యార్థులు గైర్హాజరు ఎంఈఓ మల్లారెడ్డి**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలు సోషల్ పరీక్షతో బుధవారం ముగిసాయని 49 మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2. శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 3.ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లలో మూడు కేంద్రాలలో 511మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 462 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని 49మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని, పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ శ్రీదేవి తనిఖీ చేశారని ఎంఈఓ తెలిపారు.

## శ్రీ భూ వెంకటేశ్వర స్వామి గోపుర నిర్మాణమునకు సహకారమందించండి

**- అధ్యక్షులు లింగం వెంకటేశులు**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర గల శ్రీ భూ వెంకటేశ్వరస్వామి ఆలయ గోపురం నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణమునకు దాతలు సాయ సహకారాలు అందించాలని శ్రీ భూ వెంకటేశ్వర స్వామి ఆలయ అధ్యక్షులు లింగం వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ గోపురం నిర్మాణం కట్టడానికి దేవాలయం ముందు బొమ్మలు వేయడానికి సుమారు ఐదు లక్షల రూపాయలు అవుతుంది అన్నారు. ఈ గుడికి ఆదాయ వనరులు లేనందున భక్తాదులు దాతలు ముందుకు వచ్చి ఆలయ గోపురం నిర్మాణమునకు సాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ గోపురం నిర్మాణం బ్రహ్మ కపాలం పూజలు చేయవలసి ఉందన్నారు. ఈ నిర్మాణం కాకినాడ కళా శిల్పిలచే అతి సుందరంగా నిర్మాణం చేపడుతున్నామన్నారు.

## వేతనాలు సక్రమంగా ఇవ్వకుంటే కుటుంబాలు ఎలా గడవాలి

**ఆర్‌డబ్ల్యూఎస్ తాగునీటి సరఫరా కార్మికులు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ :

తమకు సక్రమంగా వేతనాలు ఇవ్వకుంటే తమ కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆర్డబ్ల్యూఎస్ తాగునీటి సరఫరా కార్మికులు వాపోయారు. గుత్తేదారు నుంచి పెండింగ్ వేతనాలను తమ ఖాతాలోకి జమ చేసేలా చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ డిఈఈ అంజుమన్ సల్గీన్ కు బుధవారం కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలల నుంచి తమకు వేతనాలు చెల్లించలేదని తెలిపారు. ప్రస్తుత మార్చి నెల నుంచి వేతనాలను పెంచాల్సి ఉందని గుర్తు చేశారు. 25నెలల పీఎఫ్ చెల్లించాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. తాగునీటి కార్మికుల ను ఆప్కాస్ లోకి విలీనం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్ వేతనాలను చెల్లించి కార్మికుల ఆదుకోవాలని డిఈఈ అంజుమన్ సల్గీన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాసులు, మల్లికార్జున, రామాంజనేయులు, ఉమాపతి, కేశవ, లక్ష్మీనారాయణ, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.పి శ్రీనివాసులు



### 1079మందికి గాను 958 మంది హాజరు

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం నందు పదవ తరగతి పరీక్ష నాలుగు సెంటర్లను బుధవారం డి.ఎస్.పి శ్రీనివాసులు పరిశీలించారు. ఏపీ మోడల్ స్కూల్, జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్, కనేకల్ క్రాస్ విద్యానికేతన్ హై స్కూల్, హతావుల్లా హై స్కూల్ నాలుగు సెంటర్లను పరిశీలించారు. బుధవారం జరిగిన సోషల్ పరీక్షల్లో ఏపీ మోడల్ స్కూల్ 297 మంది ఎక్కువగాను 248 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 49 మంది పరీక్షకు హాజరు కాలేదు. జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 240 మందికి గాను 232 మంది హాజరు కాగా 8 మంది ఆప్సెంట్ అయ్యారు. కనేకల్ క్రాస్ విద్యానికేతన్ హై స్కూల్ నందు 292 మందికి గాను 236 మంది హాజరు కాగా 56 మంది పరీక్షలు రాయడానికి హాజరు కాలేదు. ఆతావుల్లా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 250 మందికి గాను 242 మంది విద్యార్థులు హాజరు కాగా ఎనిమిదిమంది విద్యార్థులు హాజరు కాలేదు మండల వ్యాప్తంగా ఉన్న నాలుగు సెంటర్లకు గాను మొత్తం 1079 మంది విద్యార్థులు పరీక్షలు రాయల్సి ఉండగా 958 మంది విద్యార్థులు హాజరు కాగా 121 మంది పరీక్షలకు హాజరు కాలేదు. పరీక్ష కేంద్రాల్లో ఇలాంటి మాస్ కాపీరైట్ జరగకుండా పోలీసులు అధికారులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.

## మాట ఇచ్చారు... నెరవేర్చారు

### హగరి నదిపై గుండ్లపల్లి వద్ద నూతన వంతెన నిర్మాణానికి శ్రీకారం

### హర్షం వ్యక్తం చేస్తున్న బెలుగుప్ప మండల ప్రజలు





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామ సమీపాన ఉన్న హగరి నది పై కూలిన వంతెన స్థానములో దాదాపు 13 కోట్ల రూపాయలతో నూతన వంతెన నిర్మాణానికి నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించారు. గతములో ఈ వంతెన కూలిపోయిన విషయాన్నీ తెలుసుకొన్న యం. యల్.సి. వై. శివరామ రెడ్డి ఆ ప్రదేశాన్ని సందర్శించి అక్కడ వెంటనే నూతన వంతెన నిర్మించాలని ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి దృష్టికి మరియు జాతీయ రహదారుల అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్ళారు. దాదాపు 34 గ్రామాల ప్రజల రవాణాకి ఎంతో ఉపయోగంగా ఉన్న ఈ వంతెన గత సంవత్సరం తీవ్ర వరద రావడంతో పూర్తిగా కూలిపోయిన విషయం తెలిసినదే. ఈ వంతెన కులిపోవడముతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రాయదుర్గం, అనంతపురము, బళ్ళారి, చెల్లికెర తదిర పట్టణాలకు రవాణా పూర్తిగా స్థంభించినది. ప్రజలు సరుకుల నిమితం, చదువు నిమితం, ఆసుపత్రిలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారు ముఖ్యంగా రైతులు పొలాలకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్సీ శివరామ రెడ్డి దృష్టికి పోవడంతో నూతన వంతెన నిర్మాణం కొరకు కృషి చేస్తానని మాట ఇచ్చారని చెప్పిన మాట నెరవేర్చాడని తెలిపారు. వంతెన నిర్మాణం చేపట్టడానికి కృషి చేసిన ఎంఎల్సి శివరామ రెడ్డి కి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమములో నాయకులు బెలుగుప్ప మోహన్, దుద్దేకుంట సూరి, బెలుగుప్ప వెంకటేష్, గుండ్లపల్లి నగేష్ రెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచ్ పురుషోత్తం, అంజన రెడ్డి, యలవలవంక చౌదరి, బాబు నాయక్, తిమ్మరాజు, నక్కలపల్లి భాస్కర్ రెడ్డి, ముత్యాల రెడ్డి, బెలుగుప్ప శ్రీనివాసులు, తిప్పేస్వామి, రాజు, ఆంజనేయ, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనను మరోసారి స్వాగతించండి

### జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయండి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని చూసి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండని మండల వైసీపీ నాయకులు ప్రజలను కోరారు. 'ఇంటింటికి మన విశ్వన్న' ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బూదివర్తి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, కన్వీనర్ మచ్చన్న జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు సింగల్ విండో డైరెక్టర్ శివలింగప్ప, శ్రీనివాసులు, వైయస్ ఎంపీపీ పుష్పావతి, సర్పంచ్ సాహితీ రెడ్డి, ఎంపీటీసీ వరలక్ష్మి పాల్గొన్నారు. ముందుగా స్థానిక వైసిపి నాయకులు మండల నాయకులకు ఘనంగా స్వాగతం పలికి అనంతరం ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తు కే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల తలరాతలను మార్చారని గుర్తుచేశారు. విద్య, వైద్య రంగంతో పాటు మహిళ, రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. పేదలందరికీ పారదర్శకంగా పథకాలు అంది వారి జీవితాలు మరింత మెరుగుపడాలంటే రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ గెలవడం ద్వారానే సాధ్యమవుతుందని, అలాగే ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డిని గెలిపించుకోవాలని ప్రతి ఇంటికి పోయి వారికి అందిన సంక్షేమ పథకాలు వివరించి మరలా వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రామిరెడ్డి, రమేష్ పురుషోత్తం నాయకులు రామేశ్వర్ రెడ్డి, పొతన్న, వెంకటరెడ్డి, మారుతి రెడ్డి, పురుషోత్తంరాజు, రాజగోపాల్, బాబు రెడ్డి, పూలు ప్రసాద్, గురుమూర్తి, రాము భీమన్న, స్థానిక నేతలు మాజీ సర్పంచ్ మల్లికార్జున, చిత్తప్ప, శివన్న, ఈశ్వర్, శివ, ధనయ చంద్ర, తిప్పేస్వామి, నాగరాజు, అనిల్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



### అక్రమ మద్యం సరిహద్దులు దాటి వస్తే

## కఠిన చర్యలు ..

ఉరవకొండ, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక నుంచి అక్రమ మద్యం ఏపీ సరిహద్దుల్లోకి దాటి వస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని సెబ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సిబ్బందికి హెచ్చరించారు. ఉరవకొండ తో పాటు కనేకల్, గుత్తి, గుంటకల్ సెబ్ స్టేషన్లను బుధవారం సెబ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య బుధవారం తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ మద్యం రాష్ట్రంలోకి ప్రవేశించకూడదని, నిరంతరం నిఘా ఉండాలని సూచించారు.అనంతరం జిల్లా అసిస్టెంట్ ఇన్ఫోర్స్మెంట్ సూపరిండెంట్ ఎం. శ్రీరామ్ తో కలిసి సెబ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య కర్ణాటక రాష్ట్ర సరిహద్దున ఉన్న విడపనకల్, డోనేకల్ చెక్ పోస్టులను తనిఖీ చేసి సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు కర్ణాటక మద్యం అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అక్రమ మద్యమ గోడౌన్లపై, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పట్టణంలోని పాత పేటలో దాహం కేకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎనిమిదవ వార్డు పాత పేటలో కాలనీ వాసులు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. బుధవారం స్థానిక కాలనీలో నెల రోజులుగా తాగునీరు రావడం లేదని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తాగునీరు సరఫరా చేయాలని ఎన్నోసార్లు అధికారులకు తెలిపినా వారు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఉప్పునీరు తో ఇతర అవసరాలు తీర్చుకుంటు న్నామని, పక్క కాలనీలకు నీరు వస్తే ఒకటి, రెండు బిందెల నీరు తెచ్చుకొని నెట్టుకొస్తున్నామని వాపోయారు. పక్క కాలనీలకు తాగునీటి సరఫరా జరుగుతోందని, తమ కాలనీకి మాత్రం నీరు సరఫరా కావడం లేదని, అధికారులు మా పట్ల నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ కాలనీకి తాగునీటి సరఫరా సక్రమంగా చేపట్టాలని అధికారులను కోరుతున్నట్లు మహిళలు తెలిపారు.

## రంగనాథ స్వామి ఆలయానికి రూ.15.72లక్షలు ఆదాయం

గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన శ్రీ బొలికొండ రంగనాథ స్వామి ఆలయానికి రూ.15.72 లక్షల ఆదాయం లభించింది. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్, ఆలయ ఇన్చార్జి ఈవో రాణి సమక్షంలో స్వామివారి హుండీని లెక్కించగా రూ.15,723,83 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ 22 నుంచి ఏడాది మార్చి 27 వరకు సంబంధించిన హుండీని లెక్కించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రామకృష్ణ, బాలమోహన్, అర్చకులు పాల్గొన్నారు.

## స్థానిక చట్టాలు,అనుమతుల మేరకు రాజకీయ ప్రకటనలు..

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో సమావేశం నిర్వహించిన సందర్భంగా పార్టీల శాశ్వత కార్యాలయాల్లో హోర్డింగులను తొలగించడంతో పాటు పలు సమస్యలను తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఎప్పటి నుండో శాశ్వత ప్రాతిపదిక ఉన్న పార్టీ కార్యాలయాల్లో అనుమతి పొంది ఉన్న హోర్డింగులను తొలగించకుండా కొనసాగించవచ్చన్నారు. అయితే ఆ హోర్డింగుల నిర్మాణాలు బలహీనంగా ఉంటే భద్రత దృష్ట్యా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాల్లో 4x8 అడుగుల బ్యానర్, ఒక ఫ్లాగ్ ను అనుమతించాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్ర మాలకు ముందస్తు అనుమతి తప్పని సరని, అయితే ఇందుకు 48 గంటల ముందుగా సువిధ పోర్టల్ లో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. కొన్ని అత్యవస ర పరిస్థితిల్లో రాజకీయ పార్టీలు 48 గంటల ముం దు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేని పక్షం లో ఆఫ్ లైన్ ద్వారా కూడా అత్యవసర ధరఖాస్తుల ను స్వీకరించి,ఆవివరాలన్నింటినీ ఎన్కోర్ పోర్టల్ లో నమోదుచేసి సకాలంలో తగిన అనుమతులను జారీచేయాలని సూచించారు.

ముందుగా అనుమతి పొందిన తదుపరే ఇంటింటి ప్రచారానికి వెళ్లాలనే నిబంధన అమలు అసాధ్యమని,ఈ నిబంధనను పున: సమీక్షించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ముక్త కంఠంతో కోరారన్నారు. ఈ నిబంధన అమలు విషయంలో పలు రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాన్ని పరిశీలించడం తో పాటు, భారత ఎన్నికల సంఘం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకువెళ్ల డం జరిగిందన్నారు. ఈ అంశంపై త్వరలోనే సరైన నిర్ణయం తీసుకొని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.

వీడియో కన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన వాణిజ్య స్థలాలతో పాటు కార్యాలయాల్లో కూడా ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించ వద్దన్నారు. ప్రస్తుతం జాతీయ, ప్రధాన రహదారుల ప్రక్కనున్న హోర్డింగులను అన్ని రాజకీయ పార్టీలకు సమాన ప్రాతిపదికన కేటాయించాలని, నూతన హోర్డింగులకు అనుమతులను ఏమాత్రం ఇవ్వద్దన్నారు. ప్రైవేటు భవనాలపై వాల్ పెయింట్స్ కు ఎటువంటి అనుమతిలేదని, ఇప్పటికే ఉన్నవాటిని వెంటనే చెరిపించేయాలన్నారు. ప్రభుత్వ అనుమతితో ప్రైవేటు భవనాలపై ఇప్పటికే ఉన్న హోర్డింగులు, కటౌట్ల భద్రతను, నిర్మాణ స్థిరత్వాన్ని ఒకసారి పరిశీలించాలని, నిర్మాణంలో ఏమాత్రం దృఢత్వం లేకపోయినా ప్రకటనలకు అనుమతించ వద్దన్నారు. ముందస్తు అనుమతితో ప్రైవేటు ప్రాంగణాల్లో సులువుగా తరలించగలిగే ఒక జండాను, చిన్న బ్యానర్ ను ఏర్పాటు చేసుకొనేందుకు అనుమతించాలని సూచించారు. సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ విధానం పటిష్టంగా అమలు పరచాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగింపుకు సంబంధించి పెండింగ్ లో వున్న ఫారం-7 లను, మరియు వివరాలను సరిదిద్దేందుకు సంబంధించి పెండింగ్ లో వున్న ఫారం-8 లను చట్టబద్దమైన విధానంలో త్వరితగతంగా పరిష్కరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఎటువంటి అలసత్వానికి తావులేకుండా ఎవరికి నిర్దేశించిన విధులు వారి తుచ తప్పకుండా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అధికారులు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం వెంకట శివ సాయి రెడ్డి, మడకశిర గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## పల్లెల్లో మొదలైన ఎన్నికల ప్రచారాలు..

హోరా హోరీగా ఇరు పార్టీల ప్రచారాలు...



- రాజకీయ నాయకులు ప్రచారంలో బిజీ బిజీ
- రాబోయే ఎన్నికల్లో విజయంపై ఎవరి ధీమా వారిదే
- పల్లెల్లో దీపావళిని మరిపిస్తున్న సందడి..
- నామినేషన్ల కంటే ముందే ఊపందుకున్న ప్రచారం
- ఇప్పటికే హోరెత్తుతున్న ప్రచారపర్వం..

పల్లెటూళ్లలో ఎన్నికల సందడి కనిపిస్తోంది. ఓటరన్న కనిపిస్తే చాలు రాజకీయ నాయకులు రాచ మర్యాదలతో స్వాగతం పలుకుతున్నారు. పండుగలు అన్నిటిలో ఎన్నికల పండుగ ప్రత్యేకంగా ఉంటుంది. ఓటరన్నను ఆప్యాయతగా పలకరించడం, యోగ క్షేమాలు, ఆరోగ్యం గురించి తెలుసు కోవడం రాజకీయ నాయకులకు షరా మామూలే.

**● గార్లదిన్నె మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో పరిచయం ఉన్నాలేకున్నా, బంధువు అయినా కాకపోయినా కనిపించిన ప్రతి వ్యక్తిపై ప్రేమ ఒలకబోయడం రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. ఇది ఇలా ఉండగా సాధారణ ఎన్నికలు, లేదా స్థానిక సంస్థలు, లేదా పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయంటే రాజకీయ నాయకుల హడావిడి అంతా ఇంతా ఉండదు. ఎవరికి ఏమి కావాలన్నా క్షణమాగకుండా హామీ ఇవ్వడం రాజకీయ నేతల వంతు. ఆ తర్వాత ఆ హామీలు నెరవేరుస్తారో లేదో దేవుడికే ఎరుక. ఇదిలా ఉండగా నాలుగు దశాబ్దాలుగా ఓటర్లకు డబ్బులు పంచడం రాజకీయ నాయకులు అలవాటు చేసుకున్నా రు. డబ్బులు పంచనిదే ఓట్లు పడవన్న సంగతి వారికి బాగా తెలుసు. ఈ లెక్కన ఈ దఫా జరిగే ఎన్నికల్లో ఓటుకు భారీ మొత్తంలో పంపిణీ చేయాలన్న యోచనలో రాజకీయ నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. పోటీ ఎక్కువగా ఉన్నచోట ఓటు విలువ మరింత పెరుగుతుంది. సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో రాజకీయ నాయకులు కూడా ఓటర్లకు డబ్బుపంపిణీ చేసేందుకు సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ దఫా కూడా కాస్తో, కూస్తో డబ్బు చేతికి అందుతుం దని కొందరు ఓటర్లు భావిస్తున్నారు. ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే ప్రక్రియను అరికట్టేందుకు ఎన్నికల సంఘం తీవ్ర స్థాయిలోకృషి చేస్తోంది. ఓటర్లు కూడా ఒకసారి ఆలోచించుకొవాల్సిన అవసరం ఉంది.

ఐదేళ్లకి ఒక మారు జరిగే ఎన్నికల్లో ఓటును అమ్ముకోకూడదు. రాజకీయ నాయకులు ఎన్ని ప్రలో భాలు పెట్టిన వాటిని తిరస్కరించాల్సిన బాధ్యత ఓటర్లపై ఉం ది. సమాజంలో ప్రజాసేవ చేయగలిగిన నాయకుడిని ఎన్ను కోవాల్సి ఉంది. ఇలా ప్రతి ఒక్కరూ ఓటు విలువ గుర్తించి ఏ ఒక్కరూ కూడా ఓటును అమ్ముకోకుండా ప్రజాసేవ చేయగ లిగిన నాయకుడికి ఓటు వేయాల్సిన అవసరం ఉంది. ఓటు విలువ తెలిసేందుకు యువత ప్రజా చైతన్య అవ్వాల్సిన అవస రం కూడా ఉంది.

ప్రతి ఒక్కరూ ఓటు విలువ గుర్తించి సక్రమం గా వినియోగిం చుకుంటే ఈ డబ్బులు పంచే రాజకీయ పాలె గాళ్లు పరారయ్యే అవకాశం ఉంది. ఆ దిశగా యువతను మేలుకొలుపుదాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం.



## రాప్తాడు నుంచే తెలుగుదేశం విజయ దుందుభి మోగిద్దాం

- లక్షలాదిగా తరలిరావాలని మాజీ మంత్రి పిలుపు
- సభ విజయవంతానికి కార్యకర్తలదే బాధ్యత
- రాప్తాడు వేదికగా తెలుగుదేశం పార్టీ సత్తా చాటుదాం
- చంద్రబాబు నిర్వహిస్తున్న ప్రజాగళం సభలకు రాప్తాడు స్ఫూర్తి కావాలి
- పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు
- నేడు రాప్తాడులో చంద్రబాబు ప్రజాగళం సభ
- ఏర్పాట్లను పరిశీలించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, రాష్ట్ర నాయకులు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాప్తాడులో తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటనేది ప్రజాగళం సభ ద్వారా చూపిద్దామని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. గురువారం టిడిపి అధినేత చంద్రబాబు రాప్తాడు రానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, రాష్ట్ర నాయకులు, కోవెలమూడి రవీంద్ర, రవి యాదవ్, రాజశేఖర్, నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పరిశీలించారు. జనం ఎంతమంది వస్తారు.. అందుకు తగిన ఏర్పాట్లు ఉండేలా చూడాలని సునీత నాయకులకు సూచించారు. అలాగే హెలిప్యాడ్ ప్రాంతాన్ని కూడా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ చంద్రబాబు రాక నేపథ్యంలో రాప్తాడులో ఉత్సాహం కనిపిస్తోందన్నారు. పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివస్తున్నట్లు చెప్పారు. ఉదయం 11గంటలకు రాప్తాడు బస్టాండ్ సర్కిల్లో చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా గళం సభలకు పెద్ద ఎత్తున స్పందన వస్తోందని.. ఈ సభలకు మించి రాప్తాడు నిర్వహించబోయే సభ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన పోవాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అవుతేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమనే అభిప్రాయంలో ప్రజలు ఉన్నారన్నారు. అందుకే చంద్రబా బు ఎక్కడికి వెళ్లినా ఈ స్థాయిలో జన స్పందన కనిపిస్తోందని సునీత అన్నారు.

## గవి మఠం హుండీల ఆదాయం రూ.1,00,907లు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం శ్రీ గవి సిద్దేశ్వర స్వామి ఆలయ హుండీలను బుధవారం లెక్కించినట్లు మఠం సహాయ కమిషనర్ , మేనేజర్ చిట్టెమ్మ తెలిపారు. పెన్నహోబిలం ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ పర్యవేక్షణలో భక్తులు మూడు హుండీల్లో స్వామికి కానుకల రూపంలో సమర్పించిన నగదు ను గవి మఠం సిబ్బంది లెక్కించినట్లు చెప్పారు. 182 రోజుల పాటు ( 2023 సెప్టెంబర్ 27 నుంచి 2024 మార్చి 27 వరకు ) భక్తాదులు హుండీల్లో స్వామికి సమర్పించిన నగదు కానుకలు లెక్కించగా గవి మఠానికి రూ 1,00,907 వందల ఆదాయం సమకూరినట్లు సహాయ కమిషనర్, మేనేజర్ చిట్టెమ్మ వెల్లడించారు. సంబంధించిన నగదును గవి మఠ సంస్థానం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవి మఠం సిబ్బంది మధు, నారాయణస్వామి, వెంకటేశులు, రఘు రాములు, కరి బసి, గణేష్, అర్చకులు విరుపాక్షి పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు వేసి అభివృద్ధి చేస్తాం

### రోడ్ షోలో అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం మాకోడికి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు ఘజమాలతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని రోడ్లు చాలా అద్వానంగా ఉన్నాయని కనీసం గుంతలు కూడా పూడ్చకుండా వదిలేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాటన్నింటిని పూర్తి చేసి గ్రామంలో ఎక్కడ చూసిన మురికి నీరు పారుతోందని, సీసీ రోడ్లు కూడా లేవని తప్పకుండా అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్ చంద్రబాబు నాయుడు చేతుల్లో ఉందని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలాని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, శెట్టూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన రథనిర్మాణానికి రూ.లక్ష విరాళం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో బొబ్బలకుంట ఆంజనేయస్వామి నూతనరథ నిర్మాణం కోసం లక్షరూపాయలు విరాళాన్ని సిరికల్చర్ ఏడి కిరణ్ కుమార్ ప్రకటించినట్లు గ్రామ సర్పంచ్ హసీనాబీ అతావుల్లా విలేకరులకు తెలిపారు. బుధవారం స్వామివారిని దర్శించుకున్న ఏడి తన వంతు సహాయంగా నూతన రథనిర్మాణం కోసం విరాళాన్ని గ్రామ పెద్దల సమక్షంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఆలయ ధర్మకర్త గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

వారికి సునీత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తమకు ఎలాంటి ప్రాధాన్యత లేదని.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఉండగా ఇక్కడ అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. అందుకే తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వివరించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడు తూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల వల్ల పార్టీ నాయకులు చాలా ఇబ్బందులు పడ్డారని... అందుకే గతంలో ఎప్పుడూ లేనివిధంగా చేరికలు కొనసాగుతున్నాయని అన్నారు.. రానున్న రోజుల్లో ఆ పార్టీ ఖాళీ అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.. కుంటిమద్ది ఎస్సీ కాలనీ నుంచి మన్నీల ముత్యాలప్ప, మంజుల, లింగమ య్య, నరసయ్య, నరసింహప్ప, లక్ష్మీదేవి, ముత్యాల మూర్తి, వెంకటరమణమ్మ, బాబు, లక్ష్మీదేవి, మధు, రాజేశ్వరి. నాగస ముద్రం గ్రామం నుంచి ప్రతాప్, కుమ్మర చంద్రమౌళి, ఆకుల ప్రభాకర్, పెద్దన్న.. సిండికేట్ నగర్ నుంచి కందికుంట రమేష్, బండమీదపల్లి నాగభూషణ, చాకలి బాలాజీ, ఆటో రామాంజనేయులు, నరేష్ బాబు, బండమీదపల్లి ఓబిలేసు, మచ్చా బాల, రామాంజనేయులు.. కొడిమి గ్రామం కి చెందిన మాజీ ఎంపిటిసి ఎర్రిస్వామి, సీనియర్ నాయకులు ఫకృద్దీన్ తదితరులు ఉన్నారు.



## మైనార్టీలకు సీఎం జగన్ చేస్తున్న మేలును గుర్తించండి

### – నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న మేలును గుర్తించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం ముస్లిం మైనారిటీ మత పెద్దలకు సూచించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని రాణి నగర్ మీనా మసీదు బయట ముస్లిం మైనారిటీలను కలసి వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు సైఫుల్లా బేగ్, మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ రిజ్వాన్ లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపును ఇస్తున్నార న్నారు .గతంలో పాలకులు మైనార్టీలను ఓటు బ్యాంకు గాని వాడుకున్నారని గుర్తు చేశారు. అనంతపురం నగరంలో సైతం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముస్లిం మైనారిటీలకు అత్యధికంగా రాజకీయ ప్రాధాన్యత కల్పించారని పేర్కొన్నారు. మైనార్టీలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మేలును గుర్తించి రానున్న ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు అందరూ వైసిపికి అండగా నిరుద్దామని సూచించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇషాక్, రహంతుల్లా, నాయకులు తిరుపాల్ రెడ్డి , ఖాజా , గుల్జర్ పేట్ ఖాజా , మధర్ వలి ,కే ఎం బాషా , తనీషా , జావీద్ .హబీభల్లా , ఏ1 రఫీ , షేక్షావలి , దాదా ఖలెందర్ , వేముల నదీం పాల్గొన్నారు.

## రాయలసీమ చిత్రలేఖ ప్రదర్శన..

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : రాయలసీమ ప్రాంత సంస్కృతి సమాజ స్థితిగతులపై ఇటీవల తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి స్మారకార్థం నిర్వహించిన చిత్రలేఖన పోటీల సీమచిత్రాల ప్రదర్శన 29వ తేది శుక్రవారం ఉదయం 9-00 గంటలకు యస్.యస్.బి.యన్ కళాశాలలోని వేమన పౌండేషన్ కేంద్రంలో నిర్వహిస్తున్నామని పౌండేషన్ కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. వందకు పైగా చిత్రాలు ప్రదర్శనలో ఉంటాయని ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జూమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆసుపత్రి సూపరింటెండెంట్

### – ఆసుపత్రి అభివృద్ధికి కృషి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చీఫ్ సెక్రటరీ నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధికి చేపడుతున్న అంశాల గురించి ప్రధానంగా చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో కొనసాగుతున్న వివిధ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి అవసరమైన అంశాలను వారితో చర్చించారు. నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

### – ఐఎఫ్‌పి ప్యానెల్ నగదు రూ.1,30,000 రికవరీ

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని 10వ తరగతి పరీక్ష కేంద్రాలను బుధవారం నాడు ఆర్జెడి రాఘవరెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ కూడా అవకతవకలకు తావివ్వకుండా ప్రశాంతంగా పది పరీక్షల నిర్వహించడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. మొదట ఆయన నవోదయ పాఠశాల లో పర్యటించి ఆ తర్వాత 10 వ తరగతి పరీక్ష కేంద్రాలు ఏపీ ఆర్ ఎస్ పాఠశాల, ఎన్ఎస్ఆర్ జడ్పీ ఓ పాఠశాల, కాలేజ్ లో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఎక్కడైనా సమస్యలు ఉంటే నాకు తెలియజేయవచ్చు అని పేర్కొన్నారు. అదేవిధంగా శనివారం నాడు పదో తరగతి పరీక్ష రాస్తున్న ఓ విద్యార్థి ఎన్ఎస్ఆర్బో పాఠశాలలో ఐఎఫ్బి ప్యానల్ టీవీ ని పగలగొట్టడం జరిగింది దానిపై విచారణ జరిపిన ఆర్జెడి విద్యార్థి పగల పగలగొట్టిన విషయం వాస్తవమేనని ఈ విషయమై విద్యార్థి తండ్రి వద్ద నుండి రూ. 1,30,000 నగదు రికవరీ చేశామని పేర్కొన్నారు. ఆవేశంలో ఆలోచనలు ఇలాగే ఉంటాయని ఆయన పేర్కొనడం జరిగింది. విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా డీఈవో మీనాక్షి, లేపాక్షి మండల ఎంఈఓ నాగరాజు నాయక్, ఎం జె పి పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ పాల్గొన్నారు.



## ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తాను

### – శింగనమల వైయస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు.



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ప్రజలకు, జగనన్నకు బాధ్యుడనై ఉంటూ, ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తాను.. ఆదరించి..గెలిపించండి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని వైయస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. నార్పల మండలం దుర్గం, సిద్దరాచెర్ల, బోయకొట్టాల, గొల్లపల్లి, కమ్మకొట్టాల, మాల వాండ్లపల్లి, బండ్లపల్లి గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ సీపీ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ నాయకులతో కలసి ఆయన చేపట్టారు. ముందుగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ జగనన్న ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాల మేలును వివరించారు. శింగనమల స్థానిక బిడ్డగా వస్తున్నా అందుబాటులో ఉంటాను, ఆదరించండి మీకు సేవకుడిగా పని చేస్తాను. రానున్న ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును "ఫ్యాన్" గుర్తుకు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. పేదలకు పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో పేదల పక్షాన నిలిచిన జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. పేదలకు మెరుగైన విద్య, వైద్యం, సంక్షేమాభివృద్దే ధ్యేయంగా పరిపాలన సాగిందన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో విద్య, వైద్యం సంక్షేమానికి తూట్లు పొడిచారన్నారు. జగనన్న చేసిన సంక్షేమాన్ని చూసి రానున్న ఎన్నికలలో గెలవలేని భయంతో, టిడిపి, జనసేన, బిజెపి, మరికొన్ని పార్టీలు జతకట్టి జగనన్నని ఓడించడానికి వస్తున్నాయన్నారు. టీడీపీ చేస్తున్న తప్పుడు వాగ్దానాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఇచ్చిన మాట ప్రతి హామీని నెరవేర్చిన సంక్షేమ ప్రధాత జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశం..



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ఓ ఫంక్షన్ హాల్ ఆత్మీయ సమావేశాన్ని బుధవారం మధ్యాహ్నం రాజకీయ పార్టీకి చెందిన ప్రముఖుల నేతృత్వంలో నిర్వహించారు. వివిధ పార్టీలలో ఉన్న నాయకులను సమీకరించి ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారిని ఆదరించకుండా జిల్లాలో ప్రముఖులైన వారికి సీట్లు దక్కించుకుని గెలిపించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేద్దామని సమైక్యంగా పిలుపునిచ్చారు. ఇటీవల రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో గతంలో నగరంలోని హెటల్లో సామాజిక వర్గానికి చెందిన వారు ఐక్యంగా సమావేశం నిర్వహించగా బుధవారం నిర్వహించిన మరో సమావేశం పెద్ద ఎత్తున సంచలనం రేకెత్తించింది. అనంతపురం జిల్లాలో ఇప్పటికే ఇతర జిల్లాలకు చెందిన వారు రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారని దీంతో ఏళ్ళ తరబడి ఇక్కడి ప్రజానీకానికి తమ కార్యకర్తలకు భరోసా కల్పించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం అత్యంత ప్రత్యేకతను చాటుకుంది. ఈ సమావేశంలో నగరానికి చెందిన అత్యంత ప్రముఖులు ఉండడంతో ఈ సమావేశం రహస్యంగా కొనసాగింది. వారికి ప్రత్యేక విందు ఏర్పాట్లు కూడా చేశారు.

## అంజలి మృతి ఘటనలో ముగ్గురి అరెస్టు

### – మీడియాకు వివరాలు వెల్లడించిన అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రానికి చెందిన అంజలి మృతిపై నిన్న సోషల్ మీడియాలో వచ్చిన కథనంపై జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తక్షణమే స్పందించారు. అంజలి మృతి ఘటనలో ఆమె భర్త రాజు, బేల్దారులయిన దస్తగిరి, బాలులను అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ మృతి ఘటనను సీరియస్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ...లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈక్రమంలో నిన్న ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప ఆధ్వర్యంలో పోలీసులు ఈ ఘటనపై ఆరా తీశారు. ఐసిడిఎస్ వారితో కలసి మృతురాలి అత్త తులశమ్మ, ఆమె ముగ్గురు పిల్లలను సి.ఐ రెడ్డెప్ప నిన్న విచారించారు. అనుమానాస్పద మృతి కింద కేసు కూడా నమోదు చేశారు. కుటుంబ సభ్యుల స్టేట్ మెంట్ కూడా తీసుకున్నారు. అంతేకాకుండా... ఈ ఘటనను మరింత లోతుగా విచారణ చేపట్టారు. పలు విషయాలు ప్రాథమికంగా వెల్లడయ్యాయి. ఈనెల 23 వ తేదీ ఉదయం బాలు, దస్తగిరిలు అంజలినీ ఇంటి నుండీ ఆటోలో తీసికెల్లి కొన్ని గంటల తర్వాత ఇంటికి వదిలారు. ఈవిషయంలో అంజలి, ఆమె భర్త రాజు మధ్య అదే రోజు రాత్రి గొడవ తలెత్తింది. నీవు ఎక్కడెక్కడో తిరుగుతూ పిల్లల్ని పట్టించుకోవడం లేదని భార్యను నిలదీయగా... నిత్యం మద్యం సేవిస్తూ నీవు నిర్లక్ష్యంగా బాధ్యాతారాహిత్యంతో వ్యవహరిస్తూ కుటుంబాన్ని నిరాదరణకు గురి చేస్తున్నావంటూ అంజలీ కూడా నిలదీసింది. ఆరోజు బేల్దారి పనుల కోసమే వెళ్లాను, కూలీ డబ్బు వస్తే కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని బేల్దార్లు వెంట వెళ్లానంటూ ఆమె సమాధానమిచ్చినట్లు ఆ సమయంలో సూర్యనారాయణ, మరి కొందరు ప్రత్యక్ష సాక్షుల ద్వారా పోలీసులు తెలుసుకున్నారు. అదే విషయంలో భార్యాభర్తల మధ్య గొడవ తీవ్రం కావడం... భర్త తీవ్రంగా కొట్టడంతో గాయాలయినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఆతర్వాత అంజలి మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల వాంగ్మూలం ప్రకారం దస్తగిరి, బాలులను అదుపులోకి తీసుకుని మరింత లోతుగా చేపట్టిన విచారణలో మరిన్ని విషయాలు వెలుగు చూశాయి. అంజలి ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని మంచి జీవితం కల్పిస్తామని బేల్దార్లు దస్తగిరి, బాలులు నమ్మించి ఆమెను శారీరకంగా వాడుకున్నారు. ఈ విషయంలో అంజలిని ఆమె భర్త నిలదీసి తీవ్రంగా కొట్టడం... ఆ తర్వాత మృతి చెందడం... అంజలీ ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని మంచి జీవితం కల్పిస్తామని నమ్మబలికి ఆమెను శారీరకంగా వాడుకుని మోసగించడంతో ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసి ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు.

**– ఖననం చేసిన అంజలి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహణ**

జిల్లా కేంద్రానికి చెందిన అంజలి మరణంపై నిన్న అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు స్థానిక జెఎన్టీయు రోడ్డులోని హిందూ శ్మశాన వాటికలో ఖననం చేసిన అంజలి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప ఆధ్వర్యంలో పోలీసులు శ్మశాన వాటికకు చేరుకున్నారు. అనంతపురం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ డి.శివరామిరెడ్డి సమక్షంలో ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మహిళా వైద్యులతో కూడిన డాక్టర్ల బృందం ఖననం చేసిన అంజలి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చట్ట పరమైన చర్యలు చేపట్టేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.

# తోటగిరిలో ఎన్నికల ప్రచారం

**-ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. పట్ట ణంలోని తోటగిరిలో ఎన్నిక ల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ఈ రాష్ట్ర భవిష్యత్తు కాపాడాలని ప్రస్తుతమున్న వైసీపీ ప్రభుత్వం అరాచకాలు ఎక్కువ అయ్యాయి కావున ఎన్నికల్లో ఈ సైకో జగన్ ని ఇంటికి సాగనంపాలని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలిపించాలని సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, చంద్రకాంతమ్మ, రమణమ్మ, నరేంద్ర, శ్రీనివాసులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెనుగొండ ఉమ్మడి అభ్యర్థి సవితమ్మకు ఘనస్వాగతం

**– టిడిపి శ్రేణుల్లో ఉరకలేస్తున్న ఉత్సాహం**



పరిగి, మేజర్ న్యూస్ : పెనుగొండ నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ పరిగి మండలంలోని కొత్తపల్లి, నర్సాపురం, ముదిరెడ్డిపల్లి, బీరేపల్లి, ధనాపురం, సిరేకొలం, జంగాలపల్లి, కొత్త నరసాపురం, వనంపల్లి, పరిగి ప్రతి పల్లెలోనూ స్వాగత నీరాజనాలు పలుకుతున్నారు. సవితమ్మ ప్రచార కార్యక్రమాల్లో ప్రతి గ్రామానికి వెళుతూ ఇంటింటా కార్యక్రమం రోడ్ షోలతో బిజీ బిజీగా ఉంటూ పార్టీ శ్రేణులో నూతన ఉత్తేజాన్ని నింపుతున్నారు. పరిగి మండల పరిధిలోని ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సవితమ్మకు అపూర్వ స్వాగతం పలుకుతూ గజమాలతో సత్కరిస్తూ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజంతో ప్రజల ఆధార అభిమానాలు చూస్తుంటే పెనుగొండ టిడిపి జెండా ఎగురవేస్తుందని చంద్రబాబు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా ప్రతి ఒక్కరిలో మనోధైర్యం నింపుతుందని నమ్మకాన్ని సవితమ్మను ప్రజలు స్వాగతిస్తు చూపుతున్న ప్రేమాభిమానాలను బట్టి తెలిసిపోతుందని పార్టీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పరిగి అభివృద్ధి బాటలో నడిపిస్తానని పూర్తి దశలు అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తనమీద ఉంచుకున్న నమ్మకాన్ని కచ్చితంగా అమలు చేసి నిరూపించుకుంటానని మీ ఆదరాభిమానాలు చూస్తుంటే నాకు ఎంతో సంతోషంగా ఉందని మనోధైర్యాన్ని కల్పిస్తున్నారని, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అదే విధంగా మీ వంతుగా తెలుగుదేశం పార్టీని ఆదరించి రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రజా సంక్షేమం ప్రజా పాలన ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం బాగు పడుతుందని గట్టి నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. పెనుగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి అంటే ఏంటో పరిచయం చేసి ప్రజలకు చూపిస్తానని సవితమ్మ ఈ సందర్భంగా ప్రజలకు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన

## మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా



కదిరిటౌన్ ,మేజర్ న్యూస్ : పట్టణంలోని అత్తార్ రెసిడెన్సి నందు బుధవారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాష ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు ప్రతి సంవత్స రం మాజీ ఎమ్మెల్యే అత్తర్ ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేస్తున్నా రు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు ఐదు పూటల ప్రార్థనలు చేస్తూ అల్లాను స్మరిస్తూ ఉంటారని.. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు ముస్లిం సోదరులు కొనియా డారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం తనకు ఎంతో సంతోషంగా ఉందని మాజీ ఎమ్మె ల్యే అత్తార్ భాషా పేర్కొన్నారు.

## పది తరువాత పెళ్లి కాదు.. పదకొండు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం ములకలేడు గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "పది తరువాత పెళ్లి కాదు పదకొండు" అనే కార్యక్రమం ఆర్.డి.టి టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుతం సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి ( బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు ) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ, మండల విద్యాధికారి శ్రీధర్ విచ్చేశారు. టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని తెలియజేశారు కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ మాట్లాడుతూ తొందర్లో వేసవి సెలవులు మొదలవుతాయి కాబట్టి ఆడబిడ్డలు అందరు జాగ్రత్త ఉండాలని బాల్య వివాహాలు జరిగేదానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలుపుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడుతాయి అని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి ప్రాజెక్ట్ సమన్వయకర్త సరస్వతి, ఉపాధ్యాయులు సూరిబాబు, సత్యప్రభ, వనజ, భాగ్యవతి, అంగన్వాడి కార్యకర్తలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## సీనియర్ తెదేపా నాయకుడిని పరామర్శించిన బికే



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సింగల్ విండో డైరెక్టర్ రహంతుల్లాను హిందూపురం తెలుగుదేశం పార్ల మెంటు అభ్యర్థి బికే పార్థసారథి పరామర్శించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకున్న ఆయన రహంతుల్లా నివాసానికి చేరుకొని పరామర్శించడంతో పాటు ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సూచిస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యకర్థ దేవ నరసింహప్ప, నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఖాన్, ఉమర్ ఖాన్, అజంతుల్లా, మండల ప్రదాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మండల ఉపాధ్యాక్షుడు నరసింహామూర్తితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో డీలర్లు పాల్గొంటే కఠిన చర్యలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో డీలర్లు, ఎండియులు పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు అక్తల్ బాషా హెచ్చరించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్టోర్ డీలర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా స్టోర్ డీలర్లు ఎవరు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గోనరాదని, ఇది ఎన్నికల నియామవళికి వ్యతిరేకమని, అలా ఎవరైనా పాల్గొంటే కఠిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణాలలో ముఖ్యమంత్రి ఫోటోలతో పాటు ఏ ఇతర ఫోటోలు కూడా వుండకూడదని, వాటిని వెంటనే తొలగించాలని ఆయన అన్నారు.

# పాఠశాల వద్ద ఈవ్ టీజింగ్

**-ఓ యువతి కోసం ఘర్షణ**

**-రోడ్డు పై కొట్టుకున్న యువకులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సోమందేపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొన్ని ప్రైవేటు పాఠశాలల వద్ద కొందరు పోకీరీ యువకులు అమ్మాయిలకు ఈవ్ టీజింగ్ కు పాల్పడి వేధిస్తున్నట్లు బాధిత తల్లిదండ్రులు వాపోతున్నారు. గత కొంత కాలంగా బైక్ పై వీలింగ్ చేస్తు ద్విచక్ర వాహనాల శబ్దాలతో టెన్త్ పరీక్ష కేంద్రం వద్ద ఆకతాయిలు అలజడి సృష్టించారు. చివరి రోజు పరీక్ష కావడంతో బుధవారం పరీక్ష ముగిసిన అనంతరం అమ్మాయిలను చూసి ఓ యువకుడు ఈవ్ టీజింగ్ కు పాల్పడగా తాను ఇష్ట పడుతున్న అమ్మాయిని ఆ యువకుడు పలకరించాడని పసిగట్టి మరో నలుగురు యువకులతో కలిసి వచ్చి ఓ యువకుడి ని చితక బాదారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రెండు వర్గాలు కొట్టుకోవడం చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పలువురు వారిని విడిపించడానికి ప్రయత్నం చేయగా వారిపై కూడా తిరగబడ్డారు. మీడియా అక్కడికి చేరుకొని ఫోటోలు తీయడంతో వారు పరుగులు తీశారు. గత నాలుగు రోజుల క్రితం నక్కల గుట్ట వద్ద కూడా నలుగురు యువకులు ఓ మతిస్థిమితం లేని మహిళను లైంగికంగా వేధించినట్లు కాలనీ వాసులు చెబుతున్నారు. ప్రధానంగా గంజాయి వినియోగం వలన కొంతమంది యువకులు పై విధంగా తయారు అవుతున్నారని గ్రామంలో చర్చ జరుగుతోంది. అయితే ఘర్షణ కు దిగిన యువకులను పోలీసులు విచారణ చేస్తున్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన సిఐ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎన్నికల విధుల్లో భాగంగా సిఐ సుబ్బారాయుడు తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీని చేపట్టడం జరిగింది. మండల పరిధిలోని బోర్లపల్లి క్రాస్ వద్ద నాలుగు రోడ్ల కూడలిలో ఆయన వాహనాలు తనిఖీ చేపట్టారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో వుంచుకొని ఎటువంటి అక్రమ రవాణా జరుగకూడదని వాటిని అరికట్టడానికి ఈ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క రాష్ట్రం నుండి మద్యం, నగదు, అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని, ఎటువంటి సమాచారం అందిన వెంటనే పోలీసులకు చేరవేయాలని ఆయన సూచించారు. త్వరలో జరుగనున్న ఎన్నికలను ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఈ తనిఖీలో వెంకటేశ్, లోకేశ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి జగన్..

**– ఎన్నికల ప్రచారంలో బి.ఎస్ దిల్షాద్ పర్వీన్ మక్బూల్**



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలలో అధిక భాగం మహిళలకు కేటాయిస్తూ మహిళా పక్షపాతిగా మన్ననలు పొందుతున్న సీఎం జగనన్నను రెండవ సారి ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీ మణి బి.ఎస్ దిల్షాద్ పర్వీన్ మక్బూల్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళలకు అగ్ర పీఠం వేస్తూ అన్నిం టిలో సగభాగం వాటా కేటాయించిన జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలోని మహి ళలకు రాజకీయ ప్రాధా న్యతను పెంచుతూ 50 శాతం రిజర్వేషన్లు కేటాయించిన ఘనత కూడా సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనా రిటీలలోని బడుగు బలహీన వర్గాల మహిళలను గుర్తించి వారిని ఉన్నత పదవులలో కూర్చోబెట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వా న్ని మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పరికి నజీమున్నీసా, వైస్ చైర్ పర్సన్ కొమ్ము గంగాదేవి, కౌన్సిలర్ నూహిరా షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణతో విజయం ఖాయం..

**– నియోజక వర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి**



మడకశిర మేజర్ న్యూస్ : ప్రజాదరణ అపూర్వంగా వుంది విజయం వరించడం ఖాయమని ఉమ్మడి పార్టీల హిందూపురం పార్లమెంటు అభ్యర్థి పార్థసారథిని మడకశిర నియోజక వర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి కలిసి అభినం దించారు. బుధవారం పెనుకొండ లో వుంటున్న పార్టీ కార్యాలయంలో ఎంపి అభ్యర్థి పార్థసారథిని గుండుమల, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి , పార్టీ శ్రేణులతో కూడి తరలి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత పూలమాల వేసి శాలువాతో సత్కరించి ఎన్నికల్లో విజయాన్ని కాంక్షి స్తు ముందస్తుగా శుభాకాం క్షలు తెలిపారు. హిందూపు రం పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఉమ్మడి పార్టీలకు అనుకూల పవనాలు వీస్తున్నాయని విజయం తప్పక వరిస్తుందని ఆశాభావాన్ని గుండుమల వ్యక్తం చేశారు. వీరి వెంట జిల్లా కురాబా సాధికారిక కన్వీనర్ గోవిందప్ప, క్లస్టర్ ఇంచార్జీ కల్లుమరి సర్పంచ్ నాగరాజు, డాక్టర్ సెల్ తాలుకా అధ్యక్షుడు కృష్ణమూర్తి, తెదేపా నాయకులు యూనిట్ ఇంచార్జీ నాగభూషణ,మూర్తి ,వీర క్యాతప్ప పాల్గొన్నారు.

## బాలల సంరక్షణపై ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలి

**– రెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ భానుజ**



**రెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ భానుజ**

అనంతపురం విద్య, , మేజర్ న్యూస్ : బాలలకు సంబందించి ప్రబుత్వం ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా కూడా, పిల్లల పై చాలా ఆగాయిత్యాలు జరుతున్నాయి. బాలల హక్కులు పరిరక్షణ చట్టాలు పటిష్టంగా అమలు అవుతున్న ఆగాయిత్యాలు ఆపలేక పోవడం అన్నది ఆలోచించాల్సిన విషయం అని రెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ భానుజ తెలిపారు. చెన్నైలో ఒక వ్యక్తి రహస్యంగా చైల్డ్ పోర్నోగ్రఫీ మొబైలు ఫోన్ లో చూస్తూ ఆపై డౌన్లోడ్ చేసుకోవడం పై కేసు నమోదు కాగా ఫోక్సో యాక్ట్ , ఐటి యాక్ట్ పరిధిలోకి రాదని మద్రాసు హైకోర్టు ఉత్తరువులు ఇచ్చిందని, దీనిపై జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ , బచ్పన్ బచావో ఆందోళన్ స్వచ్ఛంద సంస్థలు సుప్రీమ్ కోర్టు ను ఆశ్రయించారని, కేసు విచారించిన సిజెఐ దర్మాసనం మద్రాసు హై కోర్టు తీర్పును తప్పుపట్టి పునః సమీక్షించాలంటూ ఆదేశాలు జారీ చేసిందన్నారు. బాలలపై హింసలకు దారితేసేలా దుశ్చర్యలు ఉంటే శిక్షలు తప్పవని హెచ్చరించాలని, పౌర సమాజం అప్రమత్తంగా ఉండాలని, పౌరులు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని సిజెఐ తీర్పు యొక్క సారాంశం అన్నారు. బాలల సంరక్షణ పై ప్రతిఒక్కరూ బాధ్యత వహించి మన బాలలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పిస్తూ, బాలలను రక్షించుకొందాం, దేశాన్ని కపాడుకొందాం అని భానుజా పేర్కొన్నారు.

## ఏకగ్రీవంగా న్యాయవాదుల సంఘం కమిటీ ఏర్పాటు



మడకశిర మేజర్ న్యూస్ : పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో వుంటున్న బార్ అసోసియేషన్‌లో బుధవారం నూతనంగా న్యాయవా దుల కమిటిని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకు న్నారు. సినియర్ న్యాయవాది వై సి. గోవర్ధన్ రెడ్డి ఎన్నికల అధికారి హెూదాలో న్యాయవాదులు నూతన కమిటిని ఏర్పాటు చేసుకు న్నారు. ఇందులో భాగంగానే బార్ అసోసియోషన్ అధ్యక్షులుగా గోవింద రాజులు, ఉపాధ్యక్షులుగా నాగేంద్ర, సెక్రేటరిగా త్రిలోక్, ట్రెజరర్‌గా హనుమంతరాయుడు, జాయింట్ సెక్రెటరి గా జయరాం యాదవ్, లైబ్రెరి కంప్యూటర్ మేనేజర్‌గా నాగరాజులను న్యాయ వాదులు ఎంపిక చేసుకున్నారు. కమిటీ ఏర్పాటులో సీనియర్ న్యాయవాదులు రఘు నాథ శాస్త్రి, నారాయణ గౌడు, మంజునాథరెడ్డి, యువ న్యాయదులు శ్రీనివాసులు, గోపాల్ రావు, ఉమేష్ చంద్ర, అశ్వత్త నారాయణ, గుడ్డంపల్లి భాస్కర్, క్రిష్టప్ప, రాజన్న, అబి జీత్ తదితర న్యాయవాదులుపాల్గోన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు..

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలంలోనీ కాలుపల్లి గేట్ వద్ద భగత్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండా కాలంలో దూర ప్రయాణం చేసే ప్రజలకు దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ సేవా సమితి సభ్యులు మరియు కాలుపల్లి ప్రజలు పాల్గొన్నారు.



## నల్లమాడలో బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ

నల్లమాడ, మేజర్ న్యూస్:



తెలుగుదేశం పార్టీ పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరం సింధూర, ఆదేశాల మేరకు నల్లమాడలోని పాత బజారులో బాబు షూరిటీ.. భవిష్యత్ గ్యారం టీ కార్యక్రమాన్ని బుధవారం టిడిపి నాయకులు కొనసాగిం చారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వివరిస్తూ ఇంటింటా తెలుగుదేశం పార్టీ ఇంతకు మునుపు అవలంబించిన పథ కాల పాటు సూపర్ సిక్స్ పథకాలు హామీ లను అమలు చేయ డం జరుగుతుందని ఓటర్లకు వివరించారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు నెలకు రూ .3000 నిరుద్యోగ భృతి, స్కూల్ వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు, ప్రతి రైతుకు ఏటా ఇరవై వేల రూపాయ లు ఆర్థిక సాయం, ఇంటింటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళలకు నెలకు 1500 రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలగు పథకాలు ఇంటింటా తిరుగుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన టువంటి పథకాలను వివరించారు. ప్రజల నుంచి కూడా ఈ పథకాలకు ఆకాంక్షి తులై తెలుగుదేశం పార్టీలో చేరుతులకు తెలియజేసిన పార్టీకి ఓటు వేయుటకు మేము సిద్ధమని ముందుకు వచ్చి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జై పల్లె సింధూర రెడ్డి..జై జై పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ నాగభూషణం నాయుడు, పఠాన్ బాబావలి, మణి కుమారి, షాజ హాన్, టీఎస్ నరసింహ, ఈశ్వరయ్య, రమణమ్మ, రమీజా, రత్నమ్మ ,ఆదిలక్ష్మి. మౌ లాలి, సాయి కుమార్ బాబావలి, ఎస్. నసీమా, నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

## సూర్యంరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని తంగేడు కుంట పంచాయతీ నల్లచెరువు పల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సూర్యం రెడ్డి అనారో గ్యంతో



ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుం టున్నారు. బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆయనను ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని జాగ్రత్త లు పాటించాలని సూచిం చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధ్య రాజు నాయుడు, రంగారెడ్డి ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :**
మండల వ్యాప్తంగా ఈ నెల 18 నుండి జరిగిన పదో తరగతి పరీక్షలు బుధవారం నాటికి ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యా శాఖ అధికారి సురేష్ తెలిపారు. నాలుగు సెంటర్లలో 1100 మంది విద్యార్థులు పరీ క్షలు రాయడం జరిగిం దన్నారు. విద్యార్థు లకు ఎలాంటి సమ స్యలు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సహకరించిన సిబ్బందికి ఎంఈఓ ధన్యవాదాలు తెలిపారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న బి.ఎస్.మక్బూల్



గాండ్లపెంట, మేజర్ న్యూస్ :
మండలం కేంద్రంలోని జీన్లకుంట రోడ్డులో గల జామియా మజీద్ లో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉదయం దాదా పు 5 గంటల నుండి రోజంతా ఉపవాస దీక్షలో ఉన్న మైనారిటీ సోదరులు సాయంత్రం ఆరున్నర గంటలకు దీక్షలు విరమించారు. ఉపవాస దీక్షల విరమించిన అనంతరం మసీదులో నిర్వహించిన రోజువారి ప్రార్థనల లో పాల్గొ న్నారు. కార్యక్రమంలో మండలం లోని ముస్లింలు, వైసిపి నాయ కులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన తనిఖీలు

అగళి మేజర్ న్యూస్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కర్ణాటక రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పెనుగొండ డిఎస్పి బాబ్ జాన్ సైదా తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఆలూడి, పి. బ్యాడిగెర, రోళ్ళ మండలంలోని కే బ్యాడిగెర, గుడిబండ మండలంలోని ఇటుకేపల్లి, మడకశిర మండలంలోని యు. రంగాపురం, అమరాపురం మండలంలో కర్ణాటక బార్డర్ చెక్ పోస్టులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమంగా మద్యం, డబ్బు, ఓటర్లను ప్రభావితం చేయడానికి తీసుకెళ్లే బహుమతులు వెండి బంగారు ఆభరణాలు, చీరలు తదితర తరలింపు పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రూ.50 వేల కన్నా ఎక్కువ నగదును కలిగి ఉంటే దానికి సంబంధించిన రసీదులు కలిగి ఉండాలని లేదంటే డబ్బును సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. అత్యవసరాలైన ఆసుపత్రి,పెళ్లి,వ్యాపార అవసరాల కు గాను నగదు తీసుకెళ్ళేవారు వెంట సరైన పత్రాలు ఉంచుకొని ఆధారాలు చూపితే



ఆ వ్యక్తులకు వెంటనే తిరిగి అప్పచెబుతామన్నారు. మడకశిర నియోజకవర్గం పూర్తిగా కర్ణాటక సరిహద్దులో ఉండటంతో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని పోలీసులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి బాబ్ జాన్ సైదా, మడకశిర రూరల్ సిఐ రాజ్ కుమార్,,మడకశిర అర్బన్ సిఐ మనోహర్, గుడిబండ ఎస్సై ముని ప్రతాప్, అగళి ఎస్సై వీరేశ్,సిబ్బంది వారి వెంట ఉన్నారు.

# మహిళల ఉజ్వల భవిష్యత్తుకు చంద్రన్న గ్యారెంటీ - జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** మహిళల ఉజ్వల భవిష్యత్తుకు చంద్రన్న గ్యారెంటీ అంటూ పట్టణం లోని సిపిఐ కాలనీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం పర్యటించారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో జెసి అస్మిత్ రెడ్డి, జనసేన కూటమి అభ్యర్థి కదిరి శ్రీకాంత్ రెడ్డి తో కలిపి కాలనీ లో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల వివరించారు. అలాగే మన చంద్రన్న మహిళల ఉజ్వల భవిష్యత్తుకు తెలుగింటి ఆడపడుచులకు భరోసానిస్తూ మహాశక్తి పేరుతో ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సం "లు నిండిన మహిళలకు ప్రతీ నెల 15 వందల రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతీ ఇంట్లో పిల్లలు ఎంత మంది చదువుతున్నా వారందరికీ ప్రతీ యేటా రూ. 15 వేల రూపాయలు, దీపం పథకం ద్వారా యేటా



ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటం జరుగుతుందని మహిళకు వివరించారు. మరింత మహిళల అభివృద్ధి కోసం సైకిల్ గుర్తు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


## మోహిని అవతారంలో దర్శనమిచ్చిన లక్ష్మీ నరసింహస్వామి..

### - భారీగా తరలివచ్చిన భక్తులు.. కిక్కిరిసిన ఆలయ పరిసరాలు

**కదిరి, మేజర్ న్యూస్ :** బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి శ్రీవారు మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమడ వీధిలలో విద్యుత్ దీప కాంతుల మధ్య మోహిని రూపంలో ఊరేగిన దేవదేవుని తిలకించేం దుకు భక్తులు పోటీ పడ్డారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి త్యాగశాలలో నిత్య కైంకర్యాలు



పూర్తిచేసి న అనంతరం మంట పోత్సవానికి శ్రీవారి ని చేర్చారు. ఆచార్య రిత్వికలు మంత్రో చ్చారణల మధ్య మోహిని ఉత్సవం నిర్వహిం చారు. ప్రత్యేక అలం కరణలో భక్తులకు శ్రీవారు కను విందు చేశారు. ఈ ఉత్సవానికి పట్టణానికి చెందిన కోట వెంకట కృష్ణమూర్తి, కోట కుమారులు ఉభయ దారులుగా వ్యవహరించారు. దేవ దానవుల పాల సముద్రాన్ని చిలకగా వచ్చిన అమృ తాన్ని సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు మోహిని అవతారమెత్తి దేవత లకు మాత్రమే పంచ డంలో విజయం సాధిం చినట్లు పురాణ కథనం. దుష్ట స్వభావం కలిగిన ప్రజానీకానికి జీవితంలు సుఖశాం తులో కరవుతాయని, సద్బుద్ధి కలిగి ఉంటే అమృతఫలం దక్కుతుందనే సందే శాన్ని చ్చేల బుధవారం రాత్రి మోహిని రూపంలో శ్రీవారు భక్తులను సమ్మోహాలను చేశారు. నాడు దేవదానవులకు మాత్రమే మోహిని రూపంలో దర్శనమి చ్చిన శ్రీమహావిష్ణువు బ్రహ్మోత్సవాలలో అదే రూపంలో దర్శనమిస్తున్నాడంతో తిలకించేం దుకు పెద్ద సంఖ్యలు భక్తులు తరలివ చ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం పరిసరాలు భక్తులతో క్రిక్కిరిసిపో యింది. మోహిని రూపంలో తిరుమల వీధిలో ఊరేగే శ్రీవారిని దర్శిం చుకొంటే వల్ల సద్బుద్ధి పొందుతారని భక్తుల నమ్మకం. ఉదయం వివిధ ప్రాంతాల నుంచి పట్టణానికి అధిక సంఖ్యలో చేరుకున్న భక్తులు రాత్రి మోహిని రూపంలో శ్రీవారిని కనులారా వీక్షించి తరించారు. కార్య క్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాస రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా కదిరి డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో పట్టణ సీఐ పుల్లయ్య, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

## కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు..

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలంలోని ధనాపురం క్రాస్ జాతీయ రహదారిలో కారు ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. 108 ద్వారా హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించడం జరిగింది.



## ప్రశాంతంగా పదవ తరగతి సోషియల్ పరీక్ష

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** పదవ తరగతి సోషల్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 142 కేంద్రాల్లో బుధవారం జరిగిన ఈ పరీక్షకు రెగ్యులర్ 31330 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 31018 మంది హాజరు కావడంతో 312 మంది గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 2538 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 647 మంది విద్యార్థులు హాజరు కావడంతో 1891 మంది విద్యార్థులు గైహాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.


శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం

కదిరి పట్టణం - శ్రీ సత్యసాయి జిల్లా .ఫోన్ నెం: 08494-221066, 221366





2024 సం॥ శ్రీవారి బ్రహ్మారథోత్సవానికి ఆహ్వానము

శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మారథోత్సవం (తేరు)

30-03-2024 (శనివారము) ఉ॥08గం॥ల నుండి ప్రారంభమగును

యావన్మంది భక్తాదులు శ్రీవారి బ్రహ్మారథోత్సవమునకు (తేరు) విచ్చేసి,వీక్షించి తరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నాము.

| తేది | | ఉత్సవములు |
|---|---|---|
| 28-03-2024 | గురువారం | ప్రజా గరుడోత్సవం |
| 29-03-2024 | శుక్రవారం | గజ వాహనం |
| 30-03-2024 | శనివారం | బ్రహ్మ రథోత్సవం (తేరు) |
| 31-03-2023 | ఆదివారం | అశ్వ వాహనం |
| 01-04-2024 | సోమవారం | తీర్థ వాది (వసంతోత్సవం) |
| 02-04-2024 | మంగళవారం | పుష్ప యాగోత్సవం |



ఆహ్వానించువారు



శ్రీ.వెండిదండి శ్రీనివాస రెడ్డి
ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి




## నేడు శ్రీవారి ప్రజా గరుడసేవ

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా గురు వా రం రాత్రి స్వామి వారు ప్రజా గరుడ సేవ ఉత్స వంపై తిరువీధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నా రు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా దివంగత కరణం లక్ష్మీ పతిరావు, వానవోలు ఉభయదారులుగా వ్యవహరిస్తారు. ప్రజా గరుడసేవ ఉత్సవంలో ఉన్న శ్రీవారిని దర్శిం చు కునేందుకు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తుల తరలిరావడం జరుగుతుంది.


రక్తదానం చేస్తున్న రామ్ చరణ్ అభిమానులు

### రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా
# 80 మంది అభిమానుల రక్తదానం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అఖిల భారత చిరంజీవి యువత రవణంస్వామి నాయుడు, రామ్ చరణ్ యువశక్తి పిలుపుమేరకు రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు పి. భవాని రవికుమార్ సూచనలతో రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 80 మంది రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరి ఇంత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత చలపతి, సీనియర్ చిరంజీవి అభిమానులు సురేష్ షామీర్ జెకె రమేష్ నాగేంద్ర రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వరుణ్ , ధనుజయరెడ్డి జిల్లా కార్యదర్శి అక్కిరాజు సాగర్ జిల్లా సహాయ కార్యదర్శి గణేష్ లోకేష్, సీనియర్ చిరంజీవి శేషాద్రి, రామ్ చరణ్ ఫ్యాన్స్ నగర ప్రధాని కార్యదర్శి సాయి ఆరిఫ్ నరేంద్ర కార్తికేయ కృష్ణ నాయక్ జతిన్ సాయి చరణ్ చరణ్ పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన టిడిపి నేతలు



కూడేరు, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని అరమకూరు గ్రామంలో టిడిపి నాయకులు సందడి చేశారు. బంది సుధా, బంది సంగన్న కూతురు పుష్పవతి ఆయన సందర్భంగా విందు ఏర్పాటు చేశారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరు కాగా టిడిపి మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య మాజీ కన్వీనర్ మురళి ప్రధాన కార్యదర్శి శివయ్య మండల టిడిపి నాయకులు జయప్రకాష్ గౌడ్, విజయ భాస్కర్ గౌడ్ మాజీ సర్పంచ్ కె ప్రసాద్ పుట్ట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్ఏను రెన్యువల్ చేయాలి

**– ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బీసీ ఆర్ దాస్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**
కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలనకు 40 ఏళ్లుగా కృషి చేస్తున్న ఆర్డిటి సంస్థకు విదేశీ నిధుల అందేలా ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించి ప్రోత్సహించాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బీసీఆర్ దాస్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆర్డిటి ద్వారా సేవలు పొందిన రాచానపల్లి, సోమల దొడ్డి, సదాశివన్ కాలనీ, కురుగుంట గ్రామాల దళితులు, రాచన పల్లి ఉప సర్పంచ్ వరలక్ష్మి ఆధ్వర్యంలో దళితులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన ప్రాంతం రాయలసీమ .రాయలసీమలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం అనంతపురం జిల్లా అన్నారు.అనంతపురం జిల్లాకు దేవుడు లా ఎక్కడో స్పెయిన్ దేశం లో పుట్టి భారతదేశానికి వచ్చిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ పలు ప్రాంతాలు తిరిగి చివరకు అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థను స్థాపించారన్నారు. అప్పటినుండి ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధే పరమావధిగా విద్య, వైద్య , గృహ నిర్మాణాలు, వికలాంగుల సంక్షేమము తదితర రంగాలలో సమాంతర ప్రభుత్వ అభివృద్ధిలా , దాదాపుగా అంతే స్థాయిలో సేవలందించారని కొనియాడారు.
అయితే ఆర్డిటి సంస్థకు విదేశాల నుంచి వచ్చే నిధులు స్తంభింప చేశారని , ఎఫ్ సి ఆర్ ఏ. ను రెన్యువల్ చేయకుండా నిలిపివేసి నందున ఎస్సీ ఎస్టీల అభివృద్దే కాక ఆర్డిటి ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితే లేనందున కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ చూపి ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎళ్లుట్ల రామకృష్ణ, రాచానపల్లి వరలక్ష్మి , సుబ్రమణ్యం, కురుగుంట మలారయుడు, రాచనపల్లి నాగేంద్ర , సదాశివనగర్ నరసింహులు , మున్న ,అక్కంపల్లి ఆంజనేయులు , సోములదొడ్డి నాగరాజు, బాలనారయన ,మల్లెల శంకర్, సుదర్శన్, శ్యామ్ , మధు ,విజయలక్ష్మి , వెంకటలక్ష్మి , శారద , జయమ్మ ,స్నేహాలత , ఏర్రిస్వమి, రామాంజి తదితర 90 మంది దాకా ఈ నిరసన లో పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్

**అగళి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హెచ్ డి హళ్లి, ఉల్లే కెర దేవరహళ్లి, వడ గుంటనహళ్లి,వడ్డెర హట్టి, సుగాలి తాండ, తౌణసనపల్లి, కంకర గ్రామంలో తెదేపా అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ బుధవారం జోరుగా ప్రచారం చేశారు. పల్లె పల్లెల్లోనూ అభ్యర్థి సునీల్ కుమార్‌కు , తండ్రి మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. పల్లెల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందించి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ రాష్ట్ర భవిష్యత్తు మరియు అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, రాష్ట్ర వక్కలిగ కన్వీనర్ పాండురంగప్ప,మాజీ ఎంపీపీ రామకృష్ణప్ప, మండల కన్వీనర్ కుమారస్వామి, మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, జిల్లా కార్యదర్శి రవి భూషణ్, పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్ర నరసింహ, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కేవన్ పల్లి సురేష్



టిడిపల్లి మంజునాథ్, మాజీ మండల కన్వీనర్ గోవిందప్ప, మాజీ అగళి సర్పంచ్ శివలింగప్ప, రామాపురం శివానంద, శ్యామ్ భోగా నాగరాజు, బొమ్మరసనపల్లి మంజునాథ్, ఎంపీటీసీ నాగోజి, మాజీ కో ఆప్షన్ మెంబర్ అలీ ఖాన్,వార్డ్ మెంబర్ ఉమేష్, త్రిల్లర్ మంజు, కేతప్ప, గుండప్ప, కోట్ల రంగనాథ్, మంజు తారక్ మీడియా కోఆర్డినేటర్ మహేష్, శివరాజ్ తదితర నాయకులు అభిమానులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజయవంతమైన గైనకాలజికల్ క్యాన్సర్ ట్రీట్మెంట్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** బెంగళూరులోని బన్నేర్గట్ట ఫోర్టిస్ ఆసుపత్రికి చెందిన డాక్టర్లు అరుదైన ఘనతను సాధించారు. గైనకాలజికల్ క్యాన్సర్ తో బాధపడుతున్న అనంతపురానికి చెందిన మహిళలకు తమ మెరుగైన వైద్యంతో పునర్జన్మనిచ్చారు. మూడు రకాల గర్భాశయ క్యాన్సర్ లతో బాధపడుతున్న ముగ్గురు మహిళలకు విజయవంతంగా చికిత్స చేసినట్లు ఫోర్టిస్ ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ వీ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆధునాతన సాంకేతిక పరికాల సాయంతో తమ ఆసుపత్రిలో వైద్యులకు మెరుగైన చికిత్సను అందుస్తున్నట్లు వెల్లడించారు.



ఎన్నో ఆసుపత్రులకు తిరిగినా గర్భాశయ క్యాన్సర్ తో బాధపడుతున్న ఆ ముగ్గురు మహిళలకు సరైన చికిత్స అందలేదు. చివరగా ఫోర్టిస్ ఆసుపత్రి తమ మెరుగైన వైద్యంతో వారికి మరో జన్మనిచ్చినట్లు అయింది. మొదటి వ్యక్తి శాలిని(పేరును మార్చడం జరిగింది) (55), రుతుక్రమం ఆగిపోయి రక్తస్రావం వంటి సమస్యతో దీర్ఘకాలికంగా బాధపడుతున్నారు. చివరగా ఇది గర్భాశయ క్యాన్సర్ మూడవ స్టేజ్ గా డాక్టర్లు నిర్ధారించారు. ఫోర్టిస్ ఆసుపత్రిలో చికిత్స చేసుకునేందుకు వచ్చిన ఆమెకు డాక్టర్లు శస్త్రచికిత్స చేయకుండానే చికిత్స అందించారు. అత్యాధునిక రేడియోషన్ థెరపీతో క్యాన్సర్ ను నయం చేశారు. 45 రోజుల పాటు పర్యవేక్షణలో ఉంచి మెరుగైన చికిత్సను అందించారు.
రెండో మహిళ చంద్రిక (పేరు మార్పు) (65), కూడా రుతు క్రమంలో మార్పులు తీవ్రమైన రక్తస్రావంతో భాధపడేవారు. ఇది రెండో దశ ఎండోమెట్రియల్ క్యాన్సర్ గా డాక్టర్లు నిర్ధారించారు. దీని కోసం గర్భాశయ శస్త్రచికిత్స చేశారు వైద్యులు.
ఈ శస్త్రచికిత్సలో భాగంగా సాల్పింగో-ఓఫోరెక్టమీ (ఒకటి లేదా రెండు అండాశయాలు మరియు ఫెలోపియన్ గొట్టాలను తొలగించే శస్త్రచికిత్స విధానం), ఓమెంటెక్టమీ (ఒక భాగం లేదా మొత్తం ఓమెంటమ్ తొలగింపు వంటి చికిత్స చేశారు. ఓమెంటమ్ అనగా పొట్ట అవయవాలను కప్పి ఉంటే లేదా రక్షించే కొవ్వు కణజాలం యొక్క సన్నని పొర. శస్త్రచికిత్సలో భాగంగానే నోడల్ డిస్సెక్షన్ (శోషరస కణాల తొలగింపు) చికిత్స చేశారు. చికిత్స అనంతరం ఆరు నెలల్లోనే రోగి కోలుకునేలా అధునాతన వైద్యం చేసినట్లు డాక్టర్లు పేర్కొన్నారు.
అండాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న మరో మహిళ రేఖ (పేరు మార్పు)కు (74) కూడా మెరుగైన వైద్యం అందించారు ఫోర్టిస్ ఆసుపత్రికి చెందిన వైద్యులు. కడుపు ఉబ్బడం, అనూహ్యంగా బరువు తగ్గడం, బలహీనత వంటి లక్షణాలతో బాధపడుతున్న రేఖకు ఈ వైద్యం చేయడం హర్షణీయమైన విషయం. ఒక సమగ్రమైన ప్రణాళికతో ఆమెకు చికిత్స చేశారు వైద్యులు. ముందుగా వ్యాధిని తగ్గించడానికి కీమోథెరపీ చేశారు. అనంతరం సీఆర్ ఎస్ మరియు హెచ్ ఐ పీఈసీ సర్జరీ (కడుపులో కణితి తొలగింపు , క్యాన్సర్ కణాలను చంపే కీమోథెరపీ) వంటి చికిత్స చేశారు. 12 గంటలపాటు వైద్యం చేసి ఆమెను క్యాన్సర్ నుంచి కాపాడారు. మెరుగైన వైద్యం, ఆసుపత్రి పర్యవేక్షణలో ఆమె క్యాన్సర్ను జయించడం గైనాకాజలికల్ సమస్యల పరిష్కారంలో ఫోర్టిస్ ఆసుపత్రి నిబద్ధతను తెలియజేస్తోంది.
ముగ్గురికి విజయవంతంగా క్యాన్సర్ చికిత్స చేయడంపై ఫోర్టిస్ ఆసుపత్రి సీనియర్ వైద్యులు శ్రీకాంత్ రెడ్డి ఈ విధంగా మాట్లాడారు.
"గైనకాలజీ సమస్యలు మహిళల ఆరోగ్యంపై తీవ్రంగా ప్రభావం చూపిస్తాయి. ఇలాంటి సమస్యల కారణంగా వారు విపరీతంగా భయానికి లోనవుతారు. ఈ క్యాన్సర్ వ్యాధులు వారిపైనే కాకుండా వారి కుటుంబ సభ్యులపై కూడా ప్రభావం చూపిస్తాయి. ఇలాంటి పరిస్థితులను అర్థం చేసుకునే మా ఆసుపత్రిలో కేవలం వైద్యం మాత్రమే కాకుండా మానసికంగా కూడా బలాన్నిచ్చే ప్రయత్నం చేస్తాం. క్యాన్సర్ చికిత్స కోసం వచ్చిన ప్రతి బాధితులకు వైద్యుల బృందం పర్యవేక్షణ ఉంటుంది. ఫోర్టిస్ ఆసుపత్రిలో అధునాతన పరికాల సాయంతో చికిత్స అందిస్తున్నాం అన్నది వాస్తవం. ఇలాంటి వైద్యంతో రోగులకు పునర్జన్మనిచ్చేందుకు మేం ప్రయత్నిస్తాం. ఎంతో మంది మహిళలు గర్భాశయ క్యాన్సర్ ను ఎదుర్కోగలరు అనే ధైర్యాన్ని ఇచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం. ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పటినుంచి డిశ్చార్జి అయ్యే వరకు వారితో మేం అండగా నిలబడుతున్నాం అని తెలిపారు.

### బాబు పరిపాలన దక్షతకు
# ఆకర్షితుడై పార్టీ మారా..

మడకశిర మేజర్ న్యూస్ : పేదల పక్షపాతి , పరిపాలన దక్షుడు, రాష్ట్ర భవిషత్కు జవసత్వాలు నింపే దార్శనికుడు నారా చంద్ర బాబు పాలనకు, నియో జక వర్గంలో సమన్వయ కర్త గుండుమల నాయకత్వం కు ఆకర్షితుడినై పాలక పార్టీని టిడిపి లో చేరానని చౌడప్ప పేర్కొన్నారు. వైకాపా పాలనలో అభివృద్ధి అటకెక్క డంతో పాటు బడుగుల పాలిట దౌర్జన్యాలు, విధ్వంసర పాలనను విసిగ వేసారి టిడిపి పాలనకు ఆకర్షితుడై పార్టీలో తన అనుయులతో కూడి వైకాపా ను వీడి వచ్చానన్నారు. పార్టీ పిరాయించి వచ్చిన గుడిబండ మండలం దాసర పల్లి చౌడప్ప అతని అనుచరులకు నియోజక వర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి టిడిపి కండువా వేసి



పార్టీలోకి స్వాగతించా రు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టరు శ్రీనివాస మూర్తి,మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, జిల్లా యస్సీ సెల్ అధ్యక్షుడు మంజునా థ్,తెదేపా నాయకులు రవిశంకర్ స్వామి,నాగరాజు, నాగభూషణం, చిత్తయ్య, నారాయణప్ప, శివన్న, డాక్టరు కృష్ణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.



## బిర్లింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండల కేంద్రంలోని బిర్లిం గేశ్వర ఆలయంలో హిందూ పురం పార్ల మెంట్ బిజెపి జనసేన తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా పార్థసారథి ఎన్నికైన సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నంజుండప్ప, నరసింహులు, క్లస్టర్ ఇంచార్జ ఆనంద్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయండి

**- పార్టీ కార్యకర్తలకు నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట సూచన**



కదిరి, మేజర్ న్యూస్ : త్వరలో జరిగే ఎన్ని కల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచే యాలని పార్టీలో చేరిన కార్యకర్తలకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పిలుపు నిచ్చారు. బుధవా రం కదిరి పట్టణంలోని ఆయన స్వగృహంలో తనకల్లు మండలం తవళం పంచాయతీ గంధోడు వారి పల్లి సింగిరి వాండ్లపల్లి గ్రామాలకు చెందిన 30 కుటుంబాలు, తిరుమ లయ్య గారి పల్లి చెందిన వైసిపి నాయ కులు వెంకట్ రెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ వెంకటరమణ ఇతర నాయకులు కందికుంట సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కార్యకర్తలతో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మరో 50 రోజుల్లో ఎన్నికలు జరగనున్నా యని కూటమి అభ్యర్థి గెలుపునకు కార్యకర్త లు పని చేయాల న్నారు. పార్టీలోకి చేరిన వారిలో గందోడి వారి పల్లి రామచంద్ర, ఆంజనేయులు, సుధాకర, జనార్ధన, రవి, ఆది, హరి , నాగమల్లు, రమేష్, సోమశేఖర్, దేవేంద్ర, వెంకట రమణ, నరసింహు లు, హనుమంతు, సింగిరి వాండ్లపల్లి వాసులు రమణ, నాగరాజు, శ్రీనివాసులు, రామాం జులు, వెంకటప్ప, వెంకటస్వామి, తదిత రులు ఉన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, మండల నాయకులు మల్లి రెడ్డి, రమణ, సత్యనారాయణ, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, చిన్నికృష్ణ, ఉన్నారు.

## మండలంలో పది పరీక్షలకు 111 మంది గైర్హాజరు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పదో తరగతి పరీక్షల్లో భాగంగా బుధవారం సాంఘిక శాస్త్రం పరీక్ష జరిగింది . ఉరవకొండ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఐదు పరీక్షా కేంద్రాల్లో 1306 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1195 మంది హాజరయ్యారు. 111 మంది గైర్హాజరయ్యారు. ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 274 మందికి 236 మంది విద్యార్థులు హాజరయ్యారు. 38 మంది గైర్హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 248 మంది కి 224 మంది విద్యార్థులు హాజరయ్యారు. 24 మంది విద్యార్థులు హాజరు కాలేదు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి 274 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 239 మంది పరీక్షకు హాజరయ్యారు.35 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. శ్రీ వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాల పరీక్షా కేంద్రంలో 260 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 253 మంది పరీక్షకు హాజరయ్యారు.7 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. ఏ వి ఆర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల పరీక్షా కేంద్రానికి 250 మంది కి 243 మంది విద్యార్థులు హాజరయ్యారు.7 మంది గౌరవాజరయ్యారు. వజ్రకరూరు మండలంలో నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్ష నిర్వహించారు. బుధవారం సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహించగా 773మందికి 707 ముందు విద్యార్థులు హాజరయ్యారు.66 ముందు విద్యార్థులు గైర్హాజరైనట్లు వజ్రకరూర్ రెండో మండల విద్యాశాఖ అధికారి తిమ్మప్ప తెలిపారు. వజ్రకరూర్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 270 మందికి 266 మంది విద్యార్థులు హాజరయ్యారు.4 మంది గైర్హాజరయ్యారు. మండలంలోని కొనకొండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 250 మంది కి 219 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 31 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. వజ్రకరూర్ ఏపీ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 253 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 222 మంది విద్యార్థులు హాజరయ్యారు. 31 విద్యార్థులు గైర్హాజరనైట్లు వజ్రకరూర్ రెండో మండల విద్యాశాఖ అధికారి తిమ్మప్ప వెల్లడించారు.

# లోన్ యాప్ ద్వారా ఘరానా మోసం..

**- అరవకూరు కి చెందిన అమాయకుడిని మోసం చేసిన వైనం**
**- లోన్ అందిస్తామని 11000 కాజేసిన ఘనులు**
**- కన్నీటి పర్యంతమవుతున్న బాధితుడు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని కూడేరు మండలం అరవకూరు గ్రామానికి చెందిన బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న శివ అనే కార్మికుడిని ఆన్లైన్ లో లోన్ అందిస్తామ ని నిండా ముంచిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శివాకు చెందిన 6304960343 నంబరుకు 9163600139 నెంబర్ నుంచి మూడు రోజుల క్రితం ఫోన్ వచ్చింది. తాము యాప్ నుంచి ఫోన్ చేస్తున్నామని నీకు అవసరమైన 50 వేల లోన్ ను అందజే స్తామని తెలియజేశారు. దీనికి సంబంధించి తొలుత 2850 నగదును ఆన్లైన్ పేమెంట్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. దీంతో నమ్మకం కుదిరిన వ్యక్తి 8981849028 నంబర్కు అమౌంట్ ను వేశాడు. మరి కొద్ది గంటల్లో లోను మంజూరు అవుతుందని తెలిపాడు. ఇది కేవలం లావాదేవీలకు సంబంధించిన అంశమని దీని ద్వారా రిజిస్టర్ చేసుకుంటామని బాధితుడికి నమ్మకం కలిగించారు. ఒకరోజు గడిచిన తర్వాత 50, 000 లోను అందించాలంటే మరో 8500 చెల్లిస్తే లోన్ మంజూరు చేస్తామని సదరు వ్యక్తి తెలియజేశాడు. దీంతో రెండవ రోజు కూడా అతను చెప్పిన విధంగా 8500 చెల్లించాడు. మరి కొద్ది గంటల్లోనే నీకు లోన్ మంజూరు అవుతుందని తెలియజేశాడు. తన దగ్గర డబ్బులు లేకపోయినా ఇతరులతో అప్పు చేసి వాటిని చెల్లించినట్లు బాధితుడు తెలియజేశా డు. 48 గంటలు ముగిసిన ఇప్పటివరకు ఎలాంటి లోన్ మంజూరు కాలేదని తన ఖాతాలో ఎలాంటి డబ్బులు జమ కాలేదని తెలుసుకొని బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. లోన్ యాప్ ల ద్వారా అమాయకులైన వారిని మోసం చేస్తున్నారంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసి కన్నీటి పర్యంతమ య్యాడు. తనకు న్యాయం చేయాలని ఆవేదన చెందాడు. ఈ అంశానికి సంబంధించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యనున్నట్లు తెలిపాడు.

## నేడు ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

**- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్**

కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు నేడు కదిరి పట్టణానికి విచ్చేస్తున్నట్లు టిడిపి నియోజక వర్గ ఇన్చార్జి కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మీడియాతో టిడిపి ఇంచార్జ్ కందికుంట మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సాయంత్రం (6.31 గంటలకు ) ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు గుండెల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముస్లిం మత పెద్దలు, ఇమామ్లు, మౌజన్లు సైతం పాల్గొనాలని కోరారు. కార్యక్ర మంలో నియోజకవర్గ పరిశీలకులు వాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు.



# రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శికి ఘన సన్మానం

**- జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శిగా బావుద్దీన్**
**- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటాం..**



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నం దు బుధవారం రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్ ను, జిల్లా మైనా రిటీ సెల్ కార్యదర్శిగా ఎస్.జె. బావుద్దీన్ ని నియమించడం జరిగింది. బుధవారం సందర్భంగా మండల నాయకుల ఆధ్వర్యంలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ని మర్యాదపూర్వకంగా కలిశారు. మండల వైయస్ఆర్సీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయి, మండల స్థాయిలో పార్టీ పదవులు రావ డం, పదవులు పొందిన వారు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మాపై నమ్మకం ఉంచి ఈ పదవులు రావడానికి కృషిచేసిన కదిరి వైయస్సార్సీపి ఇన్చార్జ్ అభ్యర్థి బిఎస్ మక్బూ ల్ అహ్మద్ ని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి , ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి, అధ్యక్షులు నవీన్ నిచ్చల్ కి ప్రత్యేక అభినందనలు తెలుపు తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భం గా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గా నియ మించబడిన జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదగడం అంటే ఆషామాష పని కాదని, ఈ విధంగా ప్రతి కార్యకర్తను పెద్దపె ద్ద నాయకులు చేయ గలగే ఒకే ఒక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనే అని, బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ఎదగాలనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులమత బేధాలు లేకుండా బీసీలకు పెద్ద పీట వేయడం జరిగిం దన్నారు. నేడు రాష్ట్ర స్థాయి వరకు కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడమే అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరింత తన సేవలను అందిం చి కదిరిలో వైకాపా జెండాను మరో మారు ఎగరవేస్తామన్నారు. ఎమ్మెల్యేగా బిఎస్ మక్బూల్ ని అసెంబ్లీకి పంపిస్తామని తెలిపా రు. తన ఎన్నికకు సహకరించినటువంటి రాష్ట్ర,జిల్లా,మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల నాయకుల ఆధ్వర్యం లో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్ ను ఘనంగా సత్కరిం చారు. పదవులు పొందిన వారు ఎం.సూర్య నారాయణ రెడ్డి, కదిరి తాలూకా రైతు సంఘం అధ్యక్షు లు, హుస్సేన్ పీరా, కదిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు, వద్దిరెడ్డి హరి ప్రసాద్ రెడ్డి, వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, వద్దిరెడ్డి కృష్ణారెడ్డి, నియోజకవర్గ వైయ స్సార్ ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షులు, ముజాహిద్ బాషా, గాండ్లపెంట మండల యువత ఉపా ధ్యక్షు లు కలుబండి ఇలియాజ్, మండల మైనార్టీ ప్రధాన కార్య దర్శి,గడ్డం ఓబుల రెడ్డి, మండల యూత్ జన రల్ సెక్రెటరీ ఈ కార్య క్రమంలో మండల కన్వీ నర్ గజ్జల రవీంద్రారెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ తాతం జగన్మోహన్, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, ఎంపీ టీసీ ఇక్బాల్ నాయ కులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వైసీపీతోనే యువతకు భవిత : ఎమ్మెల్యే అనంత

## – వైసీపీ బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జ్ బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో యువత చేరిక..

## – కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనంత



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** వైసీపీతోనే యువతకు భవిత అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. వైసీపీ బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జ్ బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో.. ఎమ్మార్పీఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, ప్రభోదానంద స్వామి శిష్యులు రాఘవతోపాటు పలువురు క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు, యువకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే అనంత స్వగృహంలో పార్టీలోకి చేరిన యువకులను సాదరంగా ఆహ్వానిస్తూ, ఎమ్మెల్యే వైసీపీ కండువాలను వేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంత్కైనా ఉందన్నారు. యువతకు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ.. బడుగు బలహీన దళిత గిరిజన మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మరోసారి వైసీపీ జెండా ఎగరవేద్దామని ఎమ్మెల్యే అనంత పిలుపునిచ్చారు. బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అర్బన్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ అర్బన్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో వైసీపీని గెలిపిస్తామని రమేష్ గౌడ్ ఉద్ఘాటించారు. పార్టీలో చేరిన వారిలో రాఘవ, పెద్దన్న, బాలచంద్ర, బుగ్గ దేవేంద్ర, విహారి, బాబు, లక్ష్మీదేవి, పెద్దక్క, శివ, లావణ్య, జయమ్మ, ప్రబోధానంద శిష్యరికం సూర్యనారాయణ రెడ్డి, సుక్కిరెడ్డి, రామిరెడ్డి, వెంకటరాముడు, సూర్యనారాయణ రెడ్డి, దాము, నల్లప్ప, ఓబులేసు, భాస్కర్ రెడ్డి, సుభాష్, భాస్కర్, సత్యానంద, అశోక్, రమేష్, ఆనంద్, తరుణ్ కుమార్, కుల్లాయప్ప, సాయి, ప్రకాష్, శ్రీరాములు, రాఘవ, నరేంద్ర, ఇందు, కిరణ్, బాలాజీ, దేవరాజు, శశాంక్, వంశీ, ఫరీద్, గణేష్, పవన్, శశి, పృథ్వి, సాయి, కేశవ, వెంకటేష్‌తోపాటు పెద్ద ఎత్తున యువత ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాకే చంద్రలేఖ, నాయకులు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, సాకే కుళ్లాయిస్వామి, వాసగిరి నాగ్, సుకేశ్, తబ్రేజ్, హేమకిరణ్, పోతులయ్య, నరేంద్ర, నాగేంద్ర, పెద్దన్న, హిద్దు, బెస్త వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లి ప్రజల దాహార్తి తీర్చుతున్న డీలర్ రెడ్డప్ప రెడ్డి



తనకల్లు, మేజర్ న్యూస్ : వేసవి ప్రారంభం కావడంతో మండలం లోని ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. నీటి కోసం వ్యవసాయ బోరుబావుల వద్ద కు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని కోటపల్లి గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెల కొంది. తాగునీటి కోసం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు పడు తున్న ఇబ్బందులు చూసిన డీలర్ రెడ్డప్ప రెడ్డి సొంత నిధులతో వెచ్చించి టెంకర్ ద్వారా గ్రామ ప్రజలకు ఉచితంగా మంచినీరు అందిస్తున్నారు. అధికారులు పట్టిం చుకోని కారణంగా డీలర్ రెడ్డప్ప రెడ్డి దేవుడి లాగా ముందుకొచ్చి సొంత నిధులు వెచ్చించి తమ దాహార్తి తీర్చుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు . తాగునీటికై ఇబ్బందులు పడు తున్న ప్రజలను చూసి నీటి సరఫరా చేస్తున్న ట్లు డీలర్ తెలిపారు. తమ దాహార్తిని తీర్చుతున్న డీలర్ రెడ్డప్పరెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞ తలు తెలియజేశారు.

## నేడు, రేపు శ్రీ చౌడేశ్వరిదేవి

# పునః ప్రతిష్ట కార్యక్రమాలు..

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చోళసముద్రం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి పునః ప్రతిష్ట పూజా కార్యక్రమాలు గురువారం, శుక్రవారం నిర్వహిస్తున్నట్లు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన చోళ సముద్రం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయానికి సంప్రదాయబద్ధంగా ఆధునికరణం గావించి, రంగులు వేయించడంతోపాటు అమ్మవారికి ప్రాణ ప్రతిష్ట చేసేందుకు అవసరమైన పూజా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. గురువారం సాయంత్రం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో పూజా కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. సాయంత్రం ఐదు గంటలకు గోధూలి, గంగావతరణ, 6 గంటలకు సంకల్పం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహం, లలితా సహస్రనామార్చన, రాత్రి 8:30 గంటలకు అగ్నిముఖ ప్రయోగం, గణపతి హెూమము, వాస్తు హెూమం, పూర్ణాహుతి పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం ఉదయం ఐదు గంటలకు వేద పారాయణం, 6 గంటలకు గణపతి ప్రార్థన, నవగ్రహ హెూమం ,అష్టదిక్పాలక హెూమము, లలితా అష్టోత్తర హెూమము, దుర్గా హెూమము పూర్ణాహుతి పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని రమానందన్ సూచించారు.

